




19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం 12 జనవరి 2026 పేజీలు 13


# గ్రామానికి సర్పంచే ముఖ్యమంత్రి లాంటి వారు

- ప్రజలకు మౌళికవసతుల కల్పన, సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో సర్పంచ్‌ల పాత్ర కీలకం
- 33 జి.పిలకు 26 జిపిల్లోకాంగ్రెస్ సర్పంచ్‌లను గెలిపించుకున్న మాడ్గుల మండలానికి నిధుల కేటాయింపులో మొదటి ప్రాధాన్యతనిస్తాం
- సర్పంచ్‌ల సత్కార కార్యక్రమంలో ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు



అత్యధికమెజార్టీ సాధించిన ఆర్కపల్లిని సత్కరించి అభినందిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సత్కరించి స్వాగతం పలుకుతున్న నూతన సర్పంచ్‌లు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 11): గ్రామానికి సర్పంచే ముఖ్యమంత్రి లాంటి వారని, ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులందరికి చేర్చడంలో సర్పంచ్‌లు, పంచాయతి పాలకవర్గానిదే కీలక పాత్ర అని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. మండలంలోని 33 గ్రామపంచాయతిలకు గత నెల 17న జరిగిన ఎన్నికలు జరిగితే ఏకంగా 26 గ్రా మపంచాయతిల్లో కాంగ్రెస్ బలపర్చినవారినే సర్పంచ్‌లుగా గెలిపించుకున్న మండల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోవు రోజుల్లో ఎంపి లాడ్స్, నియోజకవర్గ అభివృద్ధి నిధుల కేటాయింపులో మాడ్గుల మండలాభివృద్ధికి

మిగతా 2లో

# తాండూరు పట్టణ అభివృద్ధికి 18 కోట్ల 70 లక్షల నిధులు విడుదల

- పరిపాలన మంజూరుకు ఆమోదం
- అన్ని వార్డులల్లో వేగవంతంగా అభివృద్ధి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి




2 లో

## చేవెళ్లకు మంత్రులు రాక

- రూ.95కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జనవరి 11) : చేవెళ్ల నియోజకవర్గంలో రూ.95కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్ రాజనరసింహ చేతుల మీదుగా శంకుస్థాపన పనులు జరుగుతాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులకు రూ. 45కోట్లు, చిలుకూరు టెంపుల్‌వ్ద ఆస్పిరేషన్ టాయిలెట్స్, వసతి గదులు(అకామిడేషన్)రూ. 2.44 కోట్లు, చందానగర్ నుంచి కవేలిగూడ రోడు వెడల్పుకు రూ. 30 కోట్లు, చేవెళ్ల పట్టణ కేంద్రంలో 100 పడకాల ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 17.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపప చేయనున్నట్లు చెప్పారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన సర్పంచ్‌లకు చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# ల్యాండ్ మాఫియా- అధికారుల కుమ్మక్కు తక్షణమే ఆపాలి

- 24 గంటల్లో అరెస్టులు లేకపోతే ఉద్యమం ఉధృతం :ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలా నగర్‌లో కొనసాగుతున్న భూవివాదంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏకశిలా నగర్‌ను సందర్శించిన ఆయన బాధిత ప్లాట్ యజమానులను పరామర్శించి, వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ? 1985లో అప్పటి కొర్రేముల గ్రామ పరిధిలో 146 ఎకరాల్లో 2086 ప్లాట్లు ఏర్పాటు చేయగా, సింగరేణి, విద్యుత్ శాఖ ఉద్యోగులు, పాల వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు వంటి సామాన్య ప్రజలు నమ్మకంతో స్థలాలు కొనుగోలు చేశారని గుర్తు చేశారు. అయితే రెవెన్యూ రికార్డుల్లోని లోపాలను ఆసరాగా చేసుకుని వెంకటేష్ అనే వ్యక్తి ల్యాండ్ మాఫియాతో కుమ్మక్కై 47 ఎకరాల భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని ఆరోపించారు. డబ్బులకు ఆశపడి అప్పటి రెవెన్యూ అధికారులు, పోలీసులు గుండాలకు మద్దతిచ్చారని విమర్శించారు. కాలనీవాసులు ఐక్యత లేకుండా ఉండటాన్ని అవకాశంగా మార్చుకుని గుండాలు దాడులు చేయడం, చంపుతామని బెదిరింపులకు

మిగతా 2లో

# గ్రామానికి సర్పంచే ముఖ్యమంత్రి లాంటి వారు

*మొదటిపేజీ తరువాయి...*

మొదటి ప్రాధాన్యతనిస్తామని వారు పేర్కొన్నారు. మాడ్గుల మండలంలోని 26 గ్రామపంచాయతిలో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉమ్మడి అభ్యర్థిగా గెలుపొంది కాంగ్రెస్‌లో చేరిన నల్లవారిపల్లి సర్పంచ్, ఆయా జి.పిల గ్రామపంచాయతిల ఉపసర్పంచ్‌లకు ఆదివారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేతలతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఎంపి, ఎమ్మెల్యేలతో పాటు టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలను శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా కాంగ్రెస్ సర్పంచ్‌ల గెలుపుకు కృషిచేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిని అభినందించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాడ్గుల అల్లుడు కావడం మూలంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని మిగతా మండలాల కంటే మాడ్గుల మండలాభివృద్ధికి ప్రత్యేక చొరవచూపుతున్నట్లు తెలిపారు. అభ్యుదయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిల చొరవతో ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ నుండి మాడ్గుల వరకు, అదేవిధంగా మాడ్గుల నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్‌రోడ్డు విస్తరణ పనులకు కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి, మండల



కాంగ్రెస్ సర్పంచ్ కొత్త జ్యోతిపాండుగౌడ్‌ను సత్కరిస్తున్న ఎంపి మల్లు రవి, నేతలు



సత్కార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపి మల్లు రవిలు

కేంద్రంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిసిరోడ్ల నిర్మాణాలకు సుమారు 10కోట్ల రూపాయల నిధులను స్పెషల్ ఫండ్ ద్వారా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా సర్పంచ్‌లుగా గెలిచినవారంతా ప్రజాసమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధికి పాలకవర్గసభ్యులతో కలిసి అంకితభావంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి కృషివల్ల మాడ్గుల మండల కేంద్రంలో ప్రభుత్వం ద్వారా ఇంటింటికి సోలార్ విద్యుత్ ఏర్పాటుచేయడం జరుగుతున్నట్లు చెప్పారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఇర్విన్ గ్రామపంచాయతిలో సుమారు 15 కోట్ల రూపాయలతో రెండు పబ్లిక్ స్కూళ్ళు ఏర్పాటుకు ప్రయత్నం జరుగుతున్నట్లు వివరించారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులంతా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి జడ్‌పిటిసి మొదలు ఎంపిటిసి సభ్యులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకోవాలని ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, టిపిసిసి అధికారప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, ఏఎమ్‌సి చైర్మన్ గీతనర్సింహ్మా, మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచ్‌లు భట్టు అనురాధకిషన్‌రెడ్డి, కొత్త జ్యోతిపాండుగౌడ్,ముదివెంటి రజిత దేవయ్యగౌడ్, కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, దుగ్గింపూడి మర్రెడ్డి, బావండ్లపల్లి కోటయ్య, కాస సత్యనారాయణ, నకిరెకంటి లక్ష్మమ్మబుచ్చయ్య, గజ్జె స్వాతిసత్యంగౌడ్, ఆమనగంటి భాస్కర్‌రెడ్డి, రాధ రమేష్‌రెడ్డి, బాణావత్ పద్మ వ ుహే ంద ర్ నాయ ుక్, శారదశ్రీనునాయక్, మాజీ సర్పంచ్‌లు గాదెమోని యాదయ్యగౌడ్, గౌర్రె రవీందర్‌రెడ్డి, పులికంటి లక్ష్మయ్య, కాట్ల యాదయ్యగౌడ్, బొజ్జ నరేందర్‌రెడ్డి, గ్యార నర్సింహ్మా, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రె కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, అభ్యుదయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వంగా లక్ష్మికాంత్‌రెడ్డి, కొప్పుల శేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్‌లు గాదెమోని దళపతిగౌడ్, సూధిని శరత్‌రెడ్డి, పందుల వెంకట్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, జగదీష్, రెడ్డమోని అలివేలు, కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, మండలంలోని వివిధ గ్రామాల వార్డుసభ్యులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూరు పట్టణ అభివృద్ధికి 18 కోట్ల 70 లక్షల నిధులు విడుదల

- పరిపాలన మంజూరుకు ఆమోదం
- అన్ని వార్డులల్లో వేగవంతంగా అభివృద్ధి
- తాండూరు ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి వెల్లడి




**తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 11):** వికారాబాద్ జిల్లా తండూరు పట్టణ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు పరిపాలన ఆమోదం కూడా లభించింది.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తో ఈ నిధుల మంజూరు కు ఆమోదం వచ్చింది.అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా,రాష్ట్ర పురపాలక శాఖ ఆమోదం తెలిపింది.నాలుగు విభాగాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది.తాండూరు టౌన్ లోని కొత్తగ ఏర్పడిన వివిధ వార్డులలో సీసీ రోడ్లు మురుగు కాలువలు,కాల్వట్లు నిర్మించడానికి ఈ నిధులను ఉపయోగించాలని ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులో పేర్కొంది.టౌన్ లోని బాలాజీ పార్క్ అభివృద్ధి తోపాటు పంప్ హౌజ్ ల పరిరక్షణకు చెంగేష్పూర్,రాఘవేంద్ర దేవాలయం వరకు రోడ్ల నిర్మాణం తోపాటు వివిధ కాలనీలల్లో సీసీ రోడ్లు నిర్మాణానికి ఈ నిధులు ఉపయోగించాలని ప్రభుత్వం విడుదల చేసిన జీఓ లో పేర్కొంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పెద్ద ఎత్తున నిధులు విడుదల కావడం తో తాండూరులోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి పట్టుదలతో ఈ నిధులు విడుదల అయ్యాయని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ నిధులతో వివిధ కాలనీలల్లో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చెందిన ప్రతినిధులు ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

# ల్యాండ్ మాఫియా- అధికారుల కుమ్మక్కు తక్షణమే ఆపాలి

*మొదటిపేజీ తరువాయి...*

పాల్పడటం దుర్మార్గమన్నారు. గత సంవత్సరం ఇదే సమస్యపై తాను స్వయంగా వచ్చి డీజీపీ, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో మాట్లాడానని, సమస్య పరిష్కారమైందని భావించినప్పటికీ మళ్లీ సర్వే పేరుతో అధికారులను పంపడం అన్యాయమని మండిపడ్డారు. వ్యవసాయ భూమి లేకుండా కేవలం ప్లాట్లే ఉన్నాయని స్పష్టంగా ఉన్నా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేకు రావడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. ప్లాట్ యజమానులపై గుండాల దాడులు తీవ్రంగా ఖండనీయమని పేర్కొంటూ, వెంకటేష్‌తో పాటు అతనికి మద్దతిచ్చిన రెవెన్యూ, పోలీస్ అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. 24 గంటల్లో వెంకటేష్‌పై హత్యానేరం నమోదు చేసి అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించలేని పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు. ధరణి అయినా, భూ భారతి అయినా ల్యాండ్ మాఫియాలే రాజ్యమేలుతున్నాయని, హైదరాబాద్‌లో ప్లాట్ కొనాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొందన్నారు. బాధితులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, పార్టీ కార్యకర్తలు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు అందరూ సహాయానికి సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. ప్రజలు ఐక్యంగా ఉండాలని, బాధితులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, నాయకులు కౌకుంట్ల చంద్రారెడ్డి, బాలేష్, ప్రవీణ్ రావు, బసవ రాజు గౌడ్, శోభారాణి, దామోదర్ రెడ్డి, ఏకశీలనగర్ వెంచర్ ప్లాట్ల ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ ఖాయం : తోటకూర వజ్రేష్ యాదవ్

▶▶ ఎల్లంపేట నుంచి మున్సిపల్ ఎన్నికల శంఖారావం ▶▶ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 11): మేడ్చల్ జిల్లాలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధించడం ఖాయమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో సోను ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "సంక్షేమమే గెలుపు మంత్రం" అని స్పష్టం చేశారు. ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల్లోని మొత్తం 68 వార్డుల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీనే గెలుచుకుంటుందని, అన్ని చైర్మన్ పీఠాలు హస్తం ఖాతాలోకే వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రజా పాలనతో ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో స్పష్టమైన ప్రజాతీర్పు వస్తుందని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన, సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తున్నాయని తోటకూర వజ్రేష్ యాదవ్ వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్లలోపు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయని చెప్పారు. ఈ సంక్షేమ విధానాల ప్రభావం గత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లోనూ తేటతెల్లమైందని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఏ-బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, గువ్వ రవి, మాజీ సర్పంచ్ సురేందర్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ నాయకులకు సేవ చేయడమే తెలుసు : చామకూర మల్లారెడ్డి

▶▶ చౌదరిగూడలో సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో 900 మంది మహిళలతో సంక్రాంతి ముగ్గుల పోటీలు






ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11): బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలకు సేవ చేయడమే తెలుసునని, మేడ్చల్ అంటేనే ఒక చరిత్ర అని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని చౌదరిగూడలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని బీఆర్ఎస్ యువ నాయకులు, ఎస్వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ముగ్గుల పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... చౌదరిగూడలో మహిళలతో పండగ వాతావరణం ఉట్టిపడుతోందన్నారు. మేడ్చల్ అంటే మల్లన్న, మల్లన్న అంటే మేడ్చల్ అన్నట్లుగా ఈ ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని గుర్తు చేశారు. తొమ్మిది వందల మందికిపైగా మహిళలను భాగస్వాముల్ని చేస్తూ ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని, ప్రజలతో మమేకమై పండగలను ఘనంగా నిర్వహించడం బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో చౌదరిగూడకు చెందిన డి.సోన మొదటి బహుమతిగా రూ.25 వేల నగదును, వెంకటాద్రి టౌన్‌షిప్ ఫేజ్-2కు చెందిన శ్రవంతి, నవ్యలకు రెండో బహుమతిగా రూ.15 వేలను, మూడో బహుమతిగా రూ.10 వేలను, నాలుగో బహుమతిగా రూ.5 వేల నగదు బహుమతులను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ చీరలను సామల సందీప్ రెడ్డితో కలిసి మల్లారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు సామల యాదగిరి రెడ్డి, పోచారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాగులపల్లి రమేష్, పన్నాల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, కొంతం వెంకట్ రెడ్డి, వంగూరి శివశంకర్, మాజీ ఎంపీటీసీ బొడ్డు వినోద్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, చింతల రాజశేఖర్, ఆకిటీ శైలజ బాల్ రెడ్డి, అబ్బవతి సరిత స్వామి, సుర్వీ సుధాలక్ష్మి, మోటుపల్లి పోచమ్మ, చౌదరిగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతపంటి లింగం యాదవ్, వెంకటాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కందుల నవీన్ కుమార్ ముదిరాజ్, నాయకులు అబ్బవతి నర్సింహా, నర్రి కాశయ్య, యరుకల దుర్గరాజ్ గౌడ్, కోళ్ళ యాదగిరి, మంద స్వామిదాస్, డొంకని బిక్షపతి గౌడ్, నీరుడి శ్రీనివాస్, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విబిజి రాంజి బిల్లు - 2025ను రద్దు చేయాలి

▶▶ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి ▶▶ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య డిమాండ్



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 11): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ ? గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ బిల్లు, 2025 (వి బి -జి రామ్ జి ) ను, నాలుగు లేబర్ కోడ్, కొత్త విత్తన చట్టాన్ని రద్దుచెయ్యాలని మరియు నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దుచెయ్యాలని సీఐటీయూ, వ్య.కార్మిక సంఘం, రైతు సంఘంల ఆధ్వర్యంలో నేడు పోరు బాట పేరుతో జీపు జాత దోమ మండలంలోని తిమ్మాయిపల్లి, రాకొండ, బ్రాహ్మణ పల్లి మరియు దోమ మండల కేంద్రానికి కేంద్రానికి రావడం అరిగింది. జీపు జాత ముఖ్య నాయకులు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శికె శ్రీనివాస్,రైతుసంఘం జిల్లా నాయకులు ఆర్. మహిపాల్ మాట్లాడుతూ... పని చేసే హక్కును కల్పించాలన్న సార్వత్రిక డిమాండ్ ఆధారిత చట్టమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేసి దాని స్థానంలో తీసుకువచ్చిన జి రామ్ జి బిల్లు ప్రభుత్వ పథకంగా మాత్రమే ఉంటుందని అన్నారు. చట్టబద్ధమైన హక్కులు కార్మికులు కోల్పోతారని అన్నారు. ఈ బిల్లులో పని డిమాండ్‌కు తగినట్లుగా నిధులను కేటాయించాల్సిన బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుంది అన్నారు. వ్యవసాయ పనులు ఉధృతంగా వున్న సమయంలో 60 రోజుల వరకు ఉపాధిని సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వాలను అనుమతిస్తున్న నిబంధన వల్ల అత్యంత అవసరమైన కాలంలో గ్రామీణ కుటుంబాలకు పనులను నిరాకరిస్తూ, వారు భూస్వాములపై ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది అన్నారు. పని ప్రదేశాల్లో డిజిటల్ హాజరును తప్పనిసరి చేయడం సరికాదని అన్నారు. వేతనాల చెల్లింపుల కోసం బడ్జెట్లో కేంద్ర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో పంచుకోవాలన్న ఏర్పాటును తీసుకురావడం ద్వారా ఈ బిల్లు కేంద్రం బాధ్యతను తగ్గిస్తోంది.పైగా ఈ పథకానికి ఎంఎన్ఆర్ఇజిఎస్ గా వున్న పేరును జి ఆర్ఎం జి (జి రామ్ జి)గా మార్చాలన్న నీచపు ఆలోచన వెనుక బిజెపి-ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ధోరణి ప్రతిబింబిస్తోంది. ఈ నేపథ్యంలో విబి-జి రాం జీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి బుస్సా చంద్రయ్య,కె. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యూ.బుగ్గప్ప,ఉపాధ్యక్షులు ఎహ్.సత్యయ్య, రఘురామ్ సీఎహ్. సత్యయ్య, శీను,చెన్నారెడ్డి,రైతు సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 11): స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అనివారి సేవలను కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమములో ఆయా సంఘాల ప్రతినిధులు, హాస్టల్ వార్డెన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనకల్‌లో సంక్రాంతి ముత్యాల ముగ్గుల సందడి

★ తెలుగు సంప్రదాయాలకు అద్దంపట్టిన మహిళల సృజనాత్మకత



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 11): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముత్యాలముగ్గుల పోటీలు ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామంలోని శివాలయం, పోచమ్మ గుడి పరిసరాల్లో ఏర్పాటు చేసిన రంగవల్లికల పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలుగు సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. రంగురంగుల ముగ్గులతో గ్రామం పండుగ వాతావరణంలో కళకళలాడగా, సంక్రాంతి వైభవం ఉట్టిపడిందని నిర్వాహకులు చిన్నోళ్ల ప్రేమ్ సాగర్ తెలిపారు. పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.3,000, ద్వితీయ బహుమతి రూ.2,000, తృతీయ బహుమతి రూ.1,000గా ప్రకటించి, మేడ్చల్ ఎస్సై అనిత చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం లభించిందని, పండుగల సందర్భంలో సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం : తోటకూర వజ్రేష్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 11): ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా పేదలకు వరంగా మారిందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. అవసర సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తూ ఈ నిధి పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఆదివారం మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ మున్సిపాలిటీ మజీద్‌పూర్ గ్రామానికి చెందిన గిర్మాపూర్ అలేఖ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.60 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బగౌని భాస్కర్ గౌడ్, సామల జశ్వంత్ రెడ్డి, గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, కుడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగకు ఊరెళ్లేవారు జాగ్రత్తలు పాటించండి: ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 11):సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరు వెళ్తున్న వారు తగు జాగ్రత్తలు పాటించాలని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఊరికి వెళ్లేవారు తమ ఇళ్లల్లో చోరీలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంటి మెయిన్ డోర్ కి సెంట్రల్ లాక్ సిస్టం ను, సెక్యూరిటీ అలారం, సెన్సార్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వెండి, బంగారం ఆభరణాలు, డబ్బులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్ లో భద్రపరచుకోవాలని సూచించారు.ఇంట్లో ఒక లైట్ ని ఆన్ చేసి వెళ్లాలని, అలాగే కార్లు, టూ వీలర్లకు జిపిఎస్ ట్రాకర్ అమర్చుకోవాలని, ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో పర్యవేక్షించుకోవాలన్నారు. ఏదైనా అనుమానం ఉంటే డయల్ 100 కు లేదా, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

# వ్యసనాలకు దూరం.. క్రీడలతో స్నేహం..!

- గ్రామాల్లో మొదలైన ఆటల పోటీలు
- ఐపీఎల్ మాదిరి ప్రీమియర్ లీగ్స్ నిర్వహణ
- సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్ లింకుతో స్కోర్ బోర్డ్



లోయపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సీఐ

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 11) : యువత చెడు వ్యసనాలకు లోనూకాకుండా మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సంక్రాంతి సంబరాలకు ఐపీఎల్ మాదిరి వేదికలు సిద్ధమవుతున్నాయి. సంక్రాంతి పండుగ అంటే మూడు రోజుల సంబురం భోగి మంటలు, కనుమ పండుగ , కొత్త అల్లుళ్ల కోడిపందాలు ఆకాశంలో ఎగిరే రంగురంగుల పతంగుల చరిత్ర నాటిది. నేడు మండలంలోని పలు గ్రామాల్లో యువత క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు. ఏ పల్లె పోయిన ఊరు చివర పంట పొలాలలో ఉత్సాహంగా సాగుతున్న క్రికెట్ పోటీలకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. స్థానికంగా ఉండే యువతతో పాటుగా సంక్రాంతి సెలవుల్లో సొంత ఊర్లకు చేరునున్న ఉద్యోగులు, ప్రముఖులు ఐక్యత చాటుతూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నారు. ఈ క్రీడా ప్రజలకు నెల రోజుల ముందు ఆర్గనైజర్ల బృందం పారదర్శకమైన పద్ధతిలో క్రికెట్ క్రీడాకారుల టీమ్‌ల ఎంపిక నిర్వహణ తేదీలలో ప్రకటించారు. ఈ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లకు స్థానికంగా ఉండే ఉద్యోగులు, నేతలు, మాజీ , తాజా ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో ప్రోత్సహన్ని అందిస్తున్నారు. క్రికెట్ పోటీలకు అవసరమయ్యే మౌలిక వసతుల ఏర్పాటు, రంగురంగుల జెర్సీలు, క్రీడా సామాగ్రిని సమకూరుస్తున్నారు. ప్రతి రోజు ఆరు




గంటల పాటు సాగే ఈ క్రీడా పోటీల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను అనుసరిస్తూ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. మ్యాజిక్ నెంబర్లతో కూడిన ప్రత్యేక రంగుల జెర్సీలు విభిన్నముగా జట్టు క్రీడాకారులు ధరించి ప్రొఫెషనల్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ ను తలపించేలా పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు జరిగే పోటీలకు సంబంధించిన స్కోర్ బోర్డు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆన్‌లైన్ లింకు ద్వారా అందరికీ అందుబాటులో ఉండనుంది.

★ సామాజిక ఐక్యత... ఈ టోర్నిలో పలు గ్రామాలలో ఐక్యతను పెంపొందిస్తున్నాయి. కుల, మత, వయస్సు తేడా లేకుండా అందరూ ఒకే మైదానంలో కలుస్తారు. ఎవరు జట్టు గెలిచినా అది గ్రామ విజయంగా భావించే సంస్కృతి మండలంలోని పలు గ్రామాల్లో కనిపిస్తుంది. గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలు అందరూ కలిసి సంబరాల్లో పాల్గొంటారు. ఈ రకంగా పండుగకు పూర్ణతనిచ్చే ఈ ఆటలు తరాలుగా వస్తున్న గ్రామీణ సంస్కృతిని మరింత బలపరుస్తున్నాయి.

## గృహ జ్యోతి లబ్దిదారులకు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 11) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ లబ్దిపొందుతున్న లబ్దిదారులకు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క లేఖల ద్వారా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కందుకూరు విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి కొత్తగూడ గ్రామానికి చెందిన బొక్క యాదమ్మ, బొక్క బాల్‌రెడ్డి జీరో విద్యుత్ గృహజ్యోతి లబ్దిదారులకు లేఖలు అందించారు.విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును తమ పిల్లలకు చదువు, ఆరోగ్యం, కుటుంబ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ఉచిత విద్యుత్‌తో మీకుటుంబాలతో పాటు రాష్ట్రంలో 52 వేలకుపైగా కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ది పొందతున్నారని అన్నారు. ఇది ప్రజలపై భారం తగ్గించడమే కాకుండా ప్రజా ప్రభుత్వ, సంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలుస్తూ భవిష్యత్‌లో ఇలాంటి ప్రోత్సాక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని లేఖ ద్వారా తెలిపారు.కార్యక్రమంలో లైన్‌మైన్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసాలు కలిగిస్తాయి

**సర్పంచ్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 11): క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సర్పంచ్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని లేమూర్‌లో సూపర్ ప్రిమియర్ లీగ్ సీజన్-6 ను సర్పంచ్, ఉపసర్పంచ్ ఇమ్మిడి జంగయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత చెడు మార్గంలో వెళ్ళకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.సోదర, స్నేహభావంతో పాటు ఐకమత్యాన్ని పెంపొందుతాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు లీగ్‌లు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉపర్పంచ్‌లు డిల్లీ గణేష్,ఎలుక సంజీవరెడ్డి, సురసాని కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు గుల్వి కృష్ణ, ముచ్చర్ల శివపూజ,డప్పు భవానిమహేందర్,మంచాల లక్ష్మయ్య, గ్రామ నాయకులు గజాడి మహేందర్,గుల్వి జైపాల్,నేహాల్,యాచారం మహేందర్, గుల్వి సందీప్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సంతా మా ఊరి సంతా...

**అయ్యవారిపల్లి గ్రామంలో నూతనంగా సంతను ప్రారంభించిన సర్పంచ్...**

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 11 ): సంతా మా ఊరి సంతా వారానికోసారి సంతా మా ఊరి సంతా అంటూ గ్రామస్థులు సంతోషంతో ఆదివారం సంతలో సందడి చేశారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో నూతనంగా ఆదివారం సంతను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ గోపాల్‌రెడ్డి ప్రజలకు సౌకర్యంగా గ్రామంలో సంతను ఏర్పాటు చేసి నిత్యవసరాల సరుకుల క్రయ విక్రయాలను చేరువ చేశారు. ఈ సంధర్భంగా మొట్టమొదటి సారిగా గ్రామంలో సంతను ఏర్పాటు చేయడంతో రైతులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇంత కాలం కూరగాయల కొనుగోలు తదితర అవసరాల కోసం షాద్‌నగర్ పట్టణానికి రావాల్సి వచ్చేది. ఇక గ్రామంలోనే సంతను ఏర్పాటు చేయడంతో ప్రజలు సర్పంచ్ గోపాల్‌రెడ్డిని అభినందిస్తున్నారు. గ్రామ ప్రజల అవసరాలు తీర్చడమే తన లక్ష్యం అని సంత కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఎందుకు అని గ్రామం లోనే ఉంటే బాగుం టుందనే ఉద్ధేశ్యంతో వ్యాపారస్థులతో మాట్లాడి సంతను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ గోపాల్‌రెడ్డి తెలిపారు. గ్రామ రైతులు



తాము పం డించిన కాయ గూరలను అమ్మకాల కోసం మరో గ్రా మానికి వెళ్తు ఇబ్బందులు పడుతున్నారు అని, గ్రామంలోనే సంత ఏర్పాటుతో వారికి ఇబ్బంది తొలుగుతుందని, సంతలో కావాల్సిన సౌకర్యాలను పంచాయతీ నుంచి కల్పిస్తామని వ్యాపరస్తులకు రైతులకు హామీ ఇచ్చారు.

## యోగాతో మంచి ఆరోగ్యం అందరి సొంతం




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 11)ః యోగాతో మంచి ఆరోగ్యం అందిరి సోంతం అని బి. సుగుణ అన్నారు. దేశవ్యాప్తంగా పేరుగాంచి పలు యోగా సెంటర్స్‌ని నడిపిస్తున్న భారత యోగా సంస్థ ఆద్వర్యంలో మణికొండ నేతాజీ పార్క్‌లో కొన్ని సంవత్సరాలుగా యోగా సెంటర్ నడిపిస్తున్న సంగతి తెలిసిందే. అందుకు ప్రోత్సాహకంగా నెక్నాంపూర్ పరిధిలోని స్కైలా అపార్ట్‌మెంట్ కమ్యూనిటి యోగా సెంటర్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుదీర్ కులకర్ణి, డిస్టిక్ 1 ప్రిసడెంట్ వర్ధన్‌నాయక్, సెక్రటరీ యుగెందర్, ఆర్గనైజ్ సెక్రటరీ లక్ష్మణ్‌రావు, జోనల్ ప్రసిడెంట్ మంజు అగర్వాల్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతాజీ పార్కు ఇంచార్జి సుగుణ మాట్లాడుతూ ఈ మోగా సెంటర్‌ను యోగాసాధనకు స్కైలా అపార్ట్‌మెంట్ చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ వారు కూడా వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కైలా మరియు శివాజి పార్కు సాదక్స్ మరియు శిక్షక్ దీనానంద్ అపార్ట్‌మెంట్ కమ్యూనిటి సెక్రటరీ శివకుమార్ పాల్గొని అందరి సహకారంతో సెంటర్ ఇంచార్జిగా సుధాకర్‌రావుని నియమించారు.

## విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఎన్నికలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 11)ః మణికొండలోని వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు యొక్క ఎన్నికలు నిర్మల్ చంద్ గోలెచ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు ఏకగ్రీవంగా మేనేజింగ్ డైరెక్టర్ ట్రస్టి, అధ్యక్షుడిగా అందె లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షునిగా బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, సెక్రటరీగా సుమనళిని ధర్మపురి, కోశాధ్యక్షునిగా బీమనపాటి హరి హరనాథ్‌రెడ్డి, ఆర్గనైజింగ్ మోహన్‌కుమార్ ఎన్నుకొబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా భావంతో ట్రస్టు ప్రజా సౌకర్యార్థం ఎండాకాలంలో బాటసారుల కోసం 9 చోట్లు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అలాగే సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం చేయాలని సంక్పంచారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు, సలహదారులతో పాటు ట్రస్టు సభ్యులు తబ్రేజ్ హుస్సేన్, బొడ్డు శ్రీధర్, నరోత్తం సింగ్, తమ్మిశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే ఆమనగల్లు అభివృద్ధి సాధ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 11) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వసుపుల మానయ్య చెప్పారు. ఆదివారం ఆమనగల్లులో మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, మున్సిపాలిటీలో ఐదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తుండడం తో వారికి ప్రజలు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వీధిలైట్లు, ముర్తుజపల్లి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, నాయకులు కృష్ణ నాయక్, ఖాదర్ ఖాద్రి, హలీం, కాలే మల్లయ్య, ప్రసాద్, మల్లేష్, పులికంటి మైసయ్య, సత్యం, నాజర్, ధోని, వెంకటేష్, సాయి, శ్రీను, శివ, రాగ్యా నాయక్, రమేష్ నాయక్, కృష్ణ యాదవ్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- ముగ్గులను సందర్శించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జక్కా వెంకట్ రెడ్డి
- విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి









మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 11)ః సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. రంగురంగుల ముగ్గులతో ఆ ప్రాంతం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ ముగ్గుల పోటీలను మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సందర్శించి పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ. 10,000 నగదు – ఆనంత లక్ష్మి, ప్రసన్న, రెండవ బహుమతి రూ. 6,000 నగదు– సంధ్య, సరిత,మూడవ బహుమతి రూ. 3,000 నగదు రూ. జి. లక్ష్మి, నిహారికలకు బహుమతులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. అలాగే 10 మందికి రూ. 1,000/– కన్సలేషన్ బహుమతులు, మరో 20 మందికి ఐటిసి సంస్థ ద్వారా ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాదవి, రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, ఆంజనేయులు, బాలరాజు, జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునుకుంట్ల కిరణ్ గౌడ్,పాశం నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, అశోక్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, బుల్లెట్ శంకర్, ఉపేందర్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయక్, జిలాని పాషా, పింగళి జోగిరెడ్డి, అమర్ పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం

- గౌడ సంఘం అధ్యక్షులు వేముల కేశవ నాథం గౌడ్
- పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్
- జై గౌడ్ ఉద్యమ ఉపాధ్యక్షులు కొంపల్లి వెంకట్ గౌడ్
- కౌండిన్య సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ





మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 11)ః గౌడ సంఘం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆ సంఘం నేతలు వేముల కేశవనాథం గౌడ్, పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, జై గౌడ్ ఉద్యమ ఉపాధ్యక్షులు కొంపల్లి వెంకట్ గౌడ్ లు అన్నారు. ఈ మేరకు ఆదివారం కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం ఉప్పల్ డిపో నూతన సంవత్సర క్యాలెండర్ ను పీర్జాదిగూడలో ఆ సంఘం నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికుల సమస్య లపై నిరంతరం పోరాడుతూ రానున్న రోజుల్లో పార్టీలకు అతీతంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సదానందం గౌడ్,ప్రధాన కార్యదర్శి రంగా నాగభూషణం గౌడ్. ట్రెజరర్ బత్తుల సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు కోటి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఉక్కూరి రమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి పల్లె మల్లేశం గౌడ్, సహాయ కార్యదర్శి, బాల్ రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు వి. భాస్కర్ గౌడ్, ఎం రమేష్ గౌడ్, పి విజయ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి అంజయ్య గౌడ్, వేముల రాజు గౌడ్, సలహాదారులు చంద్రయ్య గౌడ్, పల్లె అమృతం గౌడ్, పల్లె మైసయ్య గౌడ్, పలుసం శంకర్ గౌడ్, బత్తిని ముత్యాలు గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, బిక్షపతి గౌడ్, ఆనందం గౌడ్, గౌడ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రవీణ్ కుమార్‌కు ఘన సన్మానం



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 11)ః కుల్కచర్ల మండలం పరిధిలోని కుస్మసముద్రం గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ గుడిసె పద్మను ను గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలు మహిళా సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధిని చెందాలన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకటయ్య, గ్రామ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వరాల సిరాజుద్దీన్ జన్మదిన వేడుకలు



మోమిన్ పెట్, మేజర్ న్యూస్ ( జనవరి 11)ః మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో నాయకులు కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకున్న రు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని ప్రజాసేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మహమ్మద్ హా జీ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మహమ్మద్ అప్సర్, మహమ్మద్ జాఫర్, సాదిక్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఇంచార్జ సోమారపు రవి, సీనియర్ నాయకుడు నరసింహులు,నరసింహులు, నాయకులు ఆనందం, తాజ్, అశనీ, ము జ్జు ,తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లిలో టోర్నమెంట్






దోమ, మేజర్న్యూస్ (జనవరి 11)ః బొంపల్లి గ్రామంలోని జాకీర్ చౌట్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలోని బొంపల్లి ప్రీమియం లెక్క టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో కొంపల్లి గ్రామానికి చెందిన అన్ని టీంలో పాల్గొనిటోర్నమెంట్ ని విజయవంతం చేస్తున్నారు. ఇందులో ఆర్గనైజర్స్ గా సల్మాన్ ఖాన్,ఫైముద్దీన్,ఫరీద్ షేక్, రియాజ్, ముబీర్ ఖాన్, ముత్తార్ వీళ్ళ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు.

# గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి

★ లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 11)ః గ్రామభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని లాల్ సింగ్ తండ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని లాల్ సింగ్ తండాలో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను జెసిపి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తండాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తండాలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాంలాల్, ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు గోవింద్ నాయక్, తాండవాసులు గోపాల్ నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, దశరథ్ నాయక్, శివ నాయక్, సూరారం సత్యం, బుగ్యా నాయక్, గోపాల్ నాయక్, దేవజా నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలో సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 11) ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండాలోని అన్ని వార్డులలో ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ రాథోడ్ చెప్పారు. ఆదివారం పంచాయతీలో నిర్వహిస్తున్న డ్రైనేజీ మరమ్మతు పనులను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ చెడిపోయిన డ్రైనేజీ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి సమస్య లేకుండా చేస్తామని వివరించారు. పంచాయతీలోని అన్ని సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ నిర్మాణాలను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపిన సత్కార కార్యక్రమం

- మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఘన సత్కారం
- మండల వ్యాప్తంగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, నేతలు
- 33జి.పిలకు 26 జి.పిల్లో కాంగ్రెస్ సర్పంచ్‌ల గెలుపు పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి ప్రశంసలు
- గ్రామాలలో నెలకొన్న సమస్యలు ఎంపి, ఎమ్మెల్యేలకు విన్నవించిన పలువురు నూతన సర్పంచ్‌లు
- ఇర్విన్ యువ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సత్కరించి అభినందించిన ఎంపి, ఎమ్మెల్యేలు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 11): మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల సత్కార కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి మండలంలోని 34 గ్రామపంచాయతిలకు చెందిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నేతలతో పాటు నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరాగా వాసవీ ఫంక్షన్‌హాల్ కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, అధికార ప్రతినిధి బాలాజీసింగ్, సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ మద్ధతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇర్విన్ గ్రామ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్‌లను వారు సత్కరించి అభినందించారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎంపి, ఎమ్మెల్యేల దృష్టికి తెచ్చారు. దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి హాయంలో నాగార్జునసాగర్ నుండి హైద్రాబాద్‌కు తరలించే కృష్ణాతాగునీరు మాడ్గుల మండలంతో పాటు ఆమనగల్లు మండలంలోని కొన్ని గ్రామాలకు సరఫరా అయ్యేదని, కాని గత ప్రభుత్వ హాయంలో సాగర్ నీరు నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. గౌడుకొండ్ల రిజర్వాయర్ నుండి కృష్ణాతాగునీటికి మాడ్గుల మండలానికి పునరుద్ధరించేలా ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపి మల్లు రవిలు ప్రత్యేక చొరవచూపాలని కోరారు. అదేవిధంగా వివిధ గ్రామాలు, తాండాల ప్రజల సౌలభ్యం కొరకు మాడ్గుల మండలం ఆర్కపల్లిలో కమర్షియల్ బ్యాంకు ఏర్పాటుకు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి కృషిచేయాలని విన్నవించారు. కొత్తబ్రాహ్మణపల్లి సర్పంచ్ దుగ్గింపూడి మర్రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న కుర్మేడ్ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టేలా చొరవచూపాలని ముఖ్య అతిథులకు విన్నవించారు. అదేవిధంగా మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ మాట్లాడుతూ టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి ఇటీవలే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి నివేదించడంతో మాడ్గులలో ఇంటింటికి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం కేవలం మాడ్గులకే పరిమితం కాకుండ మండలాన్ని యూనిట్‌గా తీసుకొని మాడ్గుల మండలంలోని ప్రతి గ్రామపంచాయతికి సోలార్ విద్యుత్ ఏర్పాటుచేసేలా కృషిచేయాలని కోరారు. తమ పదవీకాలంలో స్థానికంగా ఎమ్మెల్యే, ఎంపి మొదలు అధికారంలో ఇతర పార్టీ ప్రభుత్వం ఉన్నందున అభివృద్ధి ఆశించినమేరకు చేయలేకపోయామని, ప్రస్తుతం ఎమ్మెల్యే , ఎంపి కాంగ్రెస్‌కు చెందినవారే ఉండడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నూతన సర్పంచ్‌లకు ప్రజాసమస్యల పరిష్కారానికి, గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి సువర్ణవకాశమని తెలిపారు. అదేవిధంగా కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల సహకారంతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్ మాట్లాడుతూ నూతన సర్పంచ్‌లంతా విద్య, వైద్యం, ఆధ్యాత్మికం లక్ష్యంగా ముందుకు సాగి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఇర్విన్ గ్రామపంచాయతిలో గత 40 యేండ్లుగా తాను ఒక్కడినే కాంగ్రెస్ సర్పంచ్‌గా పనిచేయగా ఈ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌కు పట్టంగట్టి బావండ్లపల్లి కోటయ్యను సర్పంచ్‌గా గెలిపించారని, ఎమ్మెల్యే, ఎంపిల సహకారంతో ప్రభుత్వం ద్వారా నిధులు సాధించి ఇర్విన్‌ను సమగ్రాభివృద్ధి చేసుకుంటామని వివరించారు. మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఉంటూ ప్రజల అభిమానంతో అప్పారెడ్డిపల్లి సర్పంచ్‌గా గెలుపొందిన కాస సత్యనారాయణ మాట్లాడుతూ అప్పారెడ్డిపల్లికి ఆర్టీసి బస్సు సౌకర్యం లేదని, గతంలో తమ గ్రామం మీదుగా ఇబ్రహీంపట్నం డిపో బస్సుతో పాటు కల్వకుర్తి డిపో బస్సులు నడిపేవారని, గతకొంత కాలంగా ఆర్టీసి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సమావేశంలో వివ రించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, సీనియర్ నేత సూధిని శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో అపరిష్కృతంగా ఉన్న కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి-82 ఉప కాలువ నిర్మాణ పనులు ప్రస్తుతం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో పనులు పూర్తయి మండలానికి కృష్ణానీరు రావడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామపంచాయతిల నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మత్తు వదలి.. ఆటలు ఆడండి : సీఐ మధు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 11) : మత్తు వదలి ఆటలు ఆడాలని సీఐ మధు యువతకు సూచించారు. ఆదివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎసై నాగేశ్వర్ రావుతో కలిసి ప్రారం

**ఆరుట్లలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

భించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో యువత ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ అని చెడు మార్గంలో వెళ్తున్నప్పటికి, గ్రామాలలో యువత మాత్రం వాటన్నింటికి దూరంగా ఉంటూ శారీరక దృఢత్వం కలిగి ఉండాలనే సంకల్పంతో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గరాములు, పులగల్ల గోపాల్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ అలీ, నాయకులు నూకం రవి, చిందం బీరప్ప, అనుపాటి గణేష్, జోగు శేఖర్, బద్దు వినయ్, బోయిని ప్రశాంత్, మంకు ప్రకాశ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి పౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 11)ః మణికొండ రెడ్డి పౌండేషన్ ఆద్వర్యంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ని ఆదివారం పంచవటి కాలనీలోని కమ్యూనిటిహాల్ యందు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, టీఆర్ఎస్‌నాయకులు ఉపేందర్‌రెడ్డి, మార్కెట కమిటి డైరెక్టర్ బాల్‌రెడ్డి, సినినటులు శివారెడ్డి, సంఘం అధ్యక్షులు కూచుకుల నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యం గా ముందుకు సాగుతున్న మణికొండ రెడ్డి పౌండేషన్ కార్యక్రమాలకు సభ్యుల సహకారం మరింత బలాన్నిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందడ శ్రీకాంత్‌రెడ్డి, ట్రెజరర్ శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శరత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రావికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాప్రతనిధులుగా ఎన్నికైనా సహచర మిత్రులకు ఘనసన్మానం





కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 11): బాల్యంలో ఒకేచోట చదుకుని జీవితంలో ఒక్కొక్కరు ఒక్కొక్కరం స్థిరపడ్డారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనా సహచర మిత్రు లకు ఆదివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 1999-2000 సంవత్సరం లేమూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బాచ్‌కు చెందిన బూసరమోని భాస్కర్ ముదిరాజ్ సరస్వతిగూడ ఉపసర్పంచ్‌గా, అగర్‌మియాగూడకు చెందిన కొంచెం భాస్కర్,బైరాగిగూడకు చెందిన నగేష్‌లు వార్డు సభ్యులుగా గెలుపొందడంతో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సహచర మిత్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంకు శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 11):రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంకు కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నాగ రి ప్రీతం ఏఐసీసీ ఎస్సీ విభాగం కన్వీనర్‌గా ఎన్నిక కావడంతో ఆదివారం ఆయన నివాసంలో కందుకూరు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గూడూరు కుమార్,ఎర్ర శ్రీనివాస్, కత్తుల మల్లేష్,పికిరాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ లేకుంటే దేశం చీకట్లో మగ్గేది

▶▶ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల ఆధ్వర్యంలో వైభవంగా 205వ వారం జ్ఞానమాల కార్యక్రమం ▶▶ ముఖ్య అతిధిగా హాజరైన కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి మధార్







కీసర,మేజర్ న్యూస్ (జనవరి 11): సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఓఆ మధార్ పేర్కొన్నారు. దేశంలోని అణగారిన వర్గాలను జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన ఎన్నో అవమానాలు ఎదుర్కొని కుల రక్కసి చీకట్లను చీల్చి భారతదేశ ప్రజలకు సమానత్వ ప్రజాస్వామ్యంను అందించిన యోధుడు భారత రాజ్యాంగం నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ వివరించారు. ప్రజలను చైతన్యం చేస్తూ అంబెద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోయే దిశగా కొనసాగిస్తున్న జ్ఞానమాల కార్యక్రమం మండల కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. ఆదివారం 205వారం జ్ఞానమాల సమర్పణకు ముఖ్య అతిధిగా మండల కమిటీ ఆహ్వానం మేరకు కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఓఆ మధార్ విచ్చేశారు. సుమారు 580మంది విద్యార్థులతో వచ్చిన కళాశాల చైర్మన్ మధార్ అంబేద్కర్ సంఘం చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్పందిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సమాజంలో నిమ్నజాతి వర్గాలకు రాజ్య అధికారాన్ని చేరువచేసే దిశగా వైపు అంబేద్కర్ రచన చేసినట్లు వివరించారు. ఆ మహనీయుడు కృషివల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. నేటితరం యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున్న జ్ఞానమాలకు తరలివచ్చిన కళాశాల విద్యార్థులతో కీసర ప్రధాన చౌరస్తా ఓ పండుగ వాతావరణంను తలపించింది. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధికి మండల కమిటీ అంబేద్కర్ చిత్రపటంకు జ్ఞాపికగా అందజేశారు. ముందస్తుగా బాధ్యతతో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని మండల కమిటీ పోలీసుల సహకారంతో ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శిలు తాళ్ళ కిరణ్, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకటేష్, రాగుల రమేష్ ముదిరాజ్, కీసర శ్రీ సీతారామచంద్ర ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకపు గంగారాం ముదిరాజ్, కీసర మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, మచ్చని రమేష్ యాదవ్, తుడుం శ్రీనివాస్, మాజీ అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట్ల శ్యాం కుమార్, అంబేద్కర్ సంఘం బ్కళాశాల అధ్యాపక బృందం నర్సింహ, భాస్కర్, సంతోష్ ,యమున, మహేశ్వరి, దమ్మాయిగూడ బీఆర్ ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోడ నరేష్, నాయకులు కనకయ్య, అంబెద్కర్ సంఘం గ్రామ నాయకులు ఎర్రోల సాయిలు పెద్ద ఎత్తున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్నకు నివాళులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 11): ఘట్‌కేసర్ లో ఆదివారం వడ్డే ఓబన్న 219 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక వడ్డెర సంఘం అధ్యక్షుడు మ్యాగని నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సాయి కుమార్, ఎత్తారి, నర్సింగ్ రావు, అరుణ్ కుమార్, సత్యనారాయణ, రాందాస్, వినయ్ పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక సూర్య దినపత్రిక

▶▶ పీర్జాదిగూడ నగర మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

▶▶ సూర్య దినపత్రిక క్యాలెండర్ 2026 ను అవిష్కరణ



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 11): ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అక్రమాలను వెలికితీస్తూ, ప్రజా గొంతుకుగా సూర్య దినపత్రిక నిలిచిందని పీర్జాదిగూడ నగర మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం అయన కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ 2026 ను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ పత్రికలు, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని అన్నారు. సూర్య దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రెడ్డి, చిరంజీవి గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## కుల్కచర్లలో ఆల్ ఇండియా ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 11): కుల్కచర్ల మండల కేంద్రంలోని నేటి నుండి 13వ తేదీ వరకు ఆల్ ఇండియా ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు సంతోష్ కుమార్, నరేష్, వినోద్, భాను ప్రసాద్, అంజి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 50వేలు, ద్వితీయ బహుమతి 25వేలు, తృతీయ బహుమతి 10వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించిన క్రీడాకారులకు రూరల్ విభాగంలో క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9347879252, 9491565772, 9490312996, 8978875821 లను సంప్రదించాలన్నారు.

# ఊరడమ్మ తల్లి ... ఊరు వాడ చల్లంగా చూడు ...

▶▶ నర్సపూర్‌లో గ్రామ దేవతకు బోనాలు ▶▶ భవిష్యవాణి వినిపించిన ఏర్పులమ్మ ▶▶ పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు





పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 11): గ్రామాన్ని చల్లంగా చూడాలని ... గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ... వర్షాలు సమృద్ధిగా కురు వాలని ... పాడి పంటలు అనుకూలంగా పండాలంటూ అదివారం పెద్దేముల్ మండల నర్సపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు గ్రామ దేవతకు ( ఊరడమ్మ) జాతరను ఘనంగా నిర్వహించారు. గడప గడపకు బోనాలతో తరలి వచ్చి అమ్మవారికి నైవేధ్యం సమర్పించి , మొక్కులు తీర్చుకున్నారు. కుల మతం బేదం లేకుండా పండుగల్లో పాల్గోన్నారు. మా గ్రామాన్ని చల్లంగా చుడాలని , పాడి పంటలు సమృద్ధిగా పండాలంటు ఊరడమ్మ ( గ్రామ దేవతకు )గ్రామస్థులు, రైతులు, వ్యాపారస్థులు మొక్కులు తీర్చుకున్నారు. పోతురాజు విన్యాసాలు, ఏర్పులమ్మ భవిష్యవాణీ జాతరలో ప్రత్యేక ఆకర్షణ నిలచింది. నర్సపూర్ గ్రామ ప్రజలు మూడు రోజుల ముందే గ్రామ శివారులో ఉన్న దేవతకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు చేశారు. ప్రతి మూడేళ్లకు ఓ సారి అమ్మవారికి జాతర తీయనున్నట్లు గ్రామ పెద్దలు తెలియచేశారు. నర్సపూర్ గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు గ్రామ దేవత జాతరల్లో పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతున్న సూర్య దినపత్రిక

▶▶ అనునిత్యం ప్రజల పక్షమే ▶▶ మాజీ మంత్రి, మేడ్చెల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ▶▶ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సూర్య దిన పత్రిక 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సూర్య దిన పత్రిక 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.

మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 11): అక్షరమే ఆయుధంగా మలుచుకొని ముందుకు సాగుతూ ప్రజా గొంతుకగా నిలిచిన ఏకైక దినపత్రిక సూర్య అని మాజీ మంత్రి, మేడ్చెల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కావెంకట్ రెడ్డి లు అన్నారు. ఈ మేరకు ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో సూర్య దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను మేడిపల్లి మండల సూర్య ప్రతినిధి నర్సయ్య గౌడ్,ఆ పార్టీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అను నిత్యం ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజాధారణ పొద్దిన ఏకైక దిన పత్రిక సూర్య అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు దొంతరి హరి శంకర్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొల్తూరి మహేష్,బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, అలాగే శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, ఆంజనేయులు, బాలరాజు, జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునుకుంట్ల కిరణ్ గౌడ్,పాశం నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, అశోక్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, బుల్లెట్ శంకర్, ఉపేందర్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయక్, జిలాని పాషా, పింగళి జోగిరెడ్డి, అమర్ పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గిర్మాపూర్ గుట్టల మల్లన్న జాతరలో... ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 11)ః మేడ్చల్ డివిజన్ గిర్మాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ గుట్టల మల్లన్న కళ్యాణ మహోత్సవ జాతరలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతరలు మన ప్రాచీన సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఆదివారం కావడంతో గుట్టల మల్లన్న స్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు బోనాలతో ఆలయానికి చేరుకుని స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, పట్నం వేసి కళ్యాణం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్, బీజేపీ జిల్లా నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, మాజీ ఉపసర్పంచ్ వంగేటి రవీందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవ రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి బండి విష్ణు గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చీర్ల సత్యనారాయణతో పాటు వంగేటి హనుమంత్ రెడ్డి, మేకల దేవేందర్ రెడ్డి, మెట్టు హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, బండి బాబు గౌడ్, వంగేటి మల్లారెడ్డి, శ్రీపాల్ రెడ్డి, అరవింద్, బండి సురేష్ గౌడ్, జాకట బాబురాజ్, వంశీ రెడ్డి, అవినాష్ చారి, భరత్, కేశవ్ రెడ్డి, చీర్ల ప్రభాకర్, నరేష్, కొండం విష్ణు, గుండ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణం - కమనీయం

- వైభవంగా వెల్జాల్ శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం
- హజరైన నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి
- కళ్యాణం వీక్షించడానికి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు



తలకొండపల్లి మేజర్‌న్యూస్ (జనవరి 11) : స్వయంభూగా వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం వీక్షించడానికి చుటుట ప్రక్కల గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాలు, హైదరాబాద్ నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామి వారి కళ్యాణం కళ్ళార వీక్షించి భక్తులు తరించారు. మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామ సమీపంలోని కొండపై స్వయంభూగా వేలసిన క్ష వేదాద్రి లక్ష్మి నరసింహ్మ స్వామి వారి కళ్యాణం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణమహోత్సవాన్ని పురస్కరించు స్వామి వారి ఆలయాన్ని పచ్చని తోరణాలు, రంగు రంగుల విధుత్ ద్వీపాలతో అలంకరించారు. ఆలయ ధర్మకర్త గూడా శ్రీనివాసమూర్తి ఆద్వర్యంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణానికి నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లక్ష్మి నరసింహ్మ స్వామి కళ్యాణాన్ని తిలకించి స్వామి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారభించారు. అంతకు ముందు కళ్యాణానికి హాజరైన ప్రజా ప్రతి నిథులను అర్చకులు పూర్ణ కుభంతో స్వాగతం పలికారు. వేదపండితుల మచ్చోత్తారణలతో స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వాహించగా కళ్యాణం తిలకించడానికి చుట్టు ప్రక్క గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాలు, హైదరాబాద్ నుడి భక్తుల వేల సంఖ్యలో హాజరై కళ్యాణంలో పాల్గోని స్వామి వారి ఆశీస్సులు తీసుకోని భక్తులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్దికి తమ వంతు సహకారంగా ప్రభుత్వం ద్వార ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రాష్ట్రంలోనే ఒక గొప్ప దేవాలయంగా, అద్యాత్మిక కేంద్రంగా ఏర్పాటు చేయడానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుం దని తెలిపారు. అదేవిధంగా ఐక్యత పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తన పౌండేషన్ సహకారంతో ఆలయ అభివృద్దికి



10 లక్షల రూపాయలు విరాళంగా అందజేవారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన వంతుసహకారంగా ఆలయ అభివృద్దికి సహకారం అందించానని తెలిపారు. అధికారంలో ఉన్న ఎంపి, ఎమ్మెల్యేలు ప్రత్యేక చోరువ చూపి ప్రభుత్వం ద్వార అత్యదిక నిధులు మంజూరు చేయించి ఆలయ అభివృద్దికి సహకారం అందించాలన్నారు. మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉపపల వెంకటేష్ మాట్లాడుతూ స్వామి వారి కృపా కటాక్షంతో రబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదం మేరకు తాను కల్వకుర్తి నియేజక వర్గానికి ప్రాతి నిద్యం వస్తు ముఖ్యమంత్రిగా కెసిఆర్ అధికారంలోకి వస్తే స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, ఏఎంస చైర్మెన్ యాట గీత, ఏఎంసి డైరెక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ జడ్పి కో ఆప్షన్ ముజిబూర్ రెహమాన్, వెల్‌జాల్ సర్పంచ్ వానరాసి రాములమ్మ రామలిగం, ఉప సర్పంచ్ శివ్వ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ సిఎ సంగీత శ్రీనివాస్‌యాదవ్, పిఏసీఎస్ మాజీ వైస్ చైర్మెన్ కూన రవి కుమార్, మాజీ ఎంపిటీసి అంబాజీ, పడకల్ సర్పంచ్ డోకూరి సునిత ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షులు భగవాన్‌రెడ్డి, యాట నర్సింహ్మ, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌బాబు, వెంకట్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక



జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన సాయికిరణ్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 11): జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి సాయికిరణ్ ఎంపికయ్యాడు. ఈ నెల 13న కర్నాటకలోని మంగళూర్ అల్వాస్ కళాశాలలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీఎస్ తృతియ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాయికిరణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. బీ. శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయికిరణ్ పాలమూర్ విశ్వ విద్యాలయం నుంచి అథ్లెటిక్స్ విభాగంలో షాట్‌పుట్ పోటీల్లో పాల్గొంటాడని, బెంగళూర్‌లోని రాజీవ్ గాంధీ విశ్వ విద్యాలయం ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయికిరణ్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## మద్యం మత్తులో యువకులు హల్‌చల్





మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 11)ః మద్యం మత్తులో యువకులు హల్‌చల్ చేస్తుండంతో స్థానికులు బయ బ్రాంతులకు లోనవుతున్నారు. మణికొండ లోని పుప్పాలగూడా ప్రతిభ స్కూల్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఇద్దరు యువకులు తప్పతాగి కారు వేగంగా నడుపుతూ కరెంట్ పోల్‌ను డీ కొట్టడంతో కాలనీవాసులు అందకారంలోకి వెళ్లిపోయారు. సంఘటన స్థలంలో ఎలాంటి మనుషులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది అనుకోవచ్చు. అలాగే ఈ మద్య తెల్లవారు జామున చేవెళ్ల నుండి వస్తూ మోకిలా వద్ద ఇలాగే నలుగురు యువకులు కారుతో చె ట్టును ఢీ కోట్టడంతో అక్కడిక క్కడే మృతి చెందారు. ఇంత పెద్ద మేరా జరిగినా కనీసం పోలీసులు కనుచూపు మేర క నపడలేదు. యాక్సిడెంట్లు చేసింది మైనర్లు కావడం, కారును అక్కడనుండి హడావుడిగా తరలించడం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమ యాలలో పెట్రోలింగ్ నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకొవాలని పలువురు స్థానికులు కోరు కుంటున్నారు. అలాగే చిన్న పిల్లలకు కార్లు ఇచ్చి స్థానికుల ప్రాణాలతో చెలగాటం ఆడోద్దని తల్లి దండ్రులు ఆలో చించాలని అంటు న్నారు.



# ఈ-వ్యర్థాల సరైన నిర్వహణతోనే ఆరోగ్యకరమైన పర్యావరణం

- నాగారం డివిసన్ లో 12, 13న మెగా ఈ-వేస్ట్ శుభ్రతా కార్యక్రమం
- డిప్యూటీ కమిషనర్ ఎ. వాణికీ

కీసర,మేజర్ న్యూస్ (జనవరి 11)ః నాగారం డివిసన్ వార్డు పరిధిలో ఈ-వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలను నివారించాలనే లక్ష్యంతో ఈ నెల 12, 13 జనవరి 2026 తేదీల్లో మెగా ఈ-వ్యర్థాల శుభ్రతా కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు జిహెచ్ఎంసీ ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాత ఎలక్ట్రానిక్ పరికరాలను చెత్త బుట్టల్లో లేదా ఖాళీ ప్రదేశాల్లో పడేయడం వల్ల మట్టి, నీరు, గాలికి తీవ్ర హాని కలుగుతుందని హెచ్చరించారు. ఈ-వ్యర్థాల్లోని హానికర రసాయనాలు దీర్ఘకాలంలో ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావాలు చూపే ప్రమాదం ఉందన్నారు. అందుకే ఈ-వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి, శా యి పద్ధతుల్లో నిర్వీర్యం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.నాగారం వార్డు నివాసితులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ ఇళ్లలో ఉన్న పాత మొబైళ్లు, ఛార్జర్లు, ల్యాప్‌టాప్‌లు, బ్యాటరీలు, టీవీలు, కంప్యూటర్లు తదితర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్దేశిత కేంద్రాలకు మాత్రమే తీసుకొచ్చి అప్పగించాలని డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి కోరారు. ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన, ఆరోగ్య కరమైన నగరాన్ని నిర్మించగలమని ఆమె పేర్కొన్నారు. ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు (నాగారం): వార్డు కార్యాలయం - నాగారం వార్డు కార్యాలయం - రాంపల్లి బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్ వెంకటేశ్వర నగర్ కమ్యూనిటీ హాల్ గమనిక: ఈ-వ్యర్థాలను చెత్త బుట్టల్లో గానీ, ఖాళీ ప్రదేశాల్లో గానీ వేయరాదు. సరైన ఈ-వ్యర్థాల నిర్వహణ ద్వారా ప్రజారోగ్యం, పర్యావరణం, భావితరాల భద్రత పరిరక్షించబడుతుందని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి స్పష్టం చేశారు.



# ఘనంగా వడ్డే ఓబన్న 219 జయంతి

▶▶ వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయం ▶▶ వడ్డెర సంఘం అధ్యక్షులు, అల్లాపూర్ సర్పంచ్, చెన్నప్ప ఉపాధ్యక్షులు జిన్‌గుర్తి రాములు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 11): వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని వడ్డెర సంఘం తాండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు చెన్నప్ప, ఉపాధ్యక్షులు జినుగుర్తి రాములు అన్నారు. ఆదివారం తాండూరు మండల పరిధిలోని జిన్ గుర్తి గేటు సమీపంలో గల ప్రధాన కూడలి వద్ద వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర సంఘ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు ఓబన్న గారు సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు మరియు కుంఫనీ(కంపెనీ)కి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి.పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, ఈ రోజు వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్య సమాజం మొత్తం చాలా సీరియస్ గా తీసుకుంది.కనీసం ఇప్పటి నుండైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి, జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాము. ఈ సంచార జాతి స్వతంత్ర వీరుడి, జన్మదిన వేడుకల్లో పాల్గొని, నివాళులు అర్పించి, అతని త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము. జోహార్ స్వతంత్ర సమర వీరా! జోహార్ వడ్డే ఓబన్నా అని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ పండరి, అంతారం మాజీ సర్పంచ్ రాములు, బషీరాబాద్ మండలం కొరివిచేడు ఎంపీటీసీ వాడే శ్రీనివాస్, బందప్ప ఒల్లప్ప వెంకటయ్య, కృష్ణ, బసవరాజ్, మల్లేశం, పండరి చారి, కొరంకోట్ రమేష్ పూజారి,నాగప్ప, మానెప్ప,ప్రవీణ్, వడ్డెర సంఘం యువకులు పాల్గొన్నారు.

# నగదు రహిత చికిత్సపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

▶▶ రోడ్డు ప్రమాద వేళ భయపడొద్దు ▶▶ ప్రాణరక్షణే లక్ష్యం: జిల్లా ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 11): రోడ్డు ప్రమాదం జరిగిన క్షణాల్లో సరైన అవగాహనతో తీసుకునే నిర్ణయమే అనేక ప్రాణాలను కాపాడుతుందని, ఈ విషయంలో ప్రజలు నిర్లక్ష్యం చేయరాదని జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి తెలిపారు.దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న 'రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం?2025' పై ప్రతి పౌరుడు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ప్రకారం మోటారు వాహనాల వినియోగంతో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన ప్రతి బాధితుడు, ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు, దేశవ్యాప్తంగా ఉన్న నియమిత ఆసుపత్రుల్లో ఒక్కో వ్యక్తికి రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందేందుకు అర్హుడని వివరించారు. బాధితుడికి బీమా ఉందా లేదా అన్నది ఈ పథకానికి ఎలాంటి అడ్డంకి కాదని, ప్రమాదం జరిగిన వెంటనే సమీప ఆసుపత్రికి తరలిస్తే ముందుగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకుండానే చికిత్స ప్రారంభించాల్సిందేనని స్పష్టం చేశారు. అత్యవసర చికిత్సను తిరస్కరించడం చట్ట విరుద్ధమని ఆయన గుర్తు చేశారు.అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసిన సాధారణ పౌరులపై ఎలాంటి కేసులు నమోదు చేయరాదని, గుడ్ సమారిటన్ చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని జైపాల్ రెడ్డి తెలిపారు. భయపడకుండా ముందుకు వచ్చి బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తే అనేక విలువైన ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.నియమిత ఆసుపత్రుల నెట్‌వర్క్, నిర్ణయించిన ఆరోగ్య ప్రయోజన ప్యాకేజీల ద్వారా ట్రామా కేర్‌కు సకాలంలో ప్రాప్యత, చికిత్స కొనసాగింపు, ఆర్థిక భద్రతను ఈ పథకం నిర్ధారిస్తుందని చెప్పారు. అయితే ఈ సదుపాయాలపై ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల పథకం ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఆలస్యం చేయకుండా బాధితుడిని ఆసుపత్రికి తరలించడం, నగదు రహిత చికిత్స హక్కులను తెలుసుకుని వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలని జిల్లా ఆర్టీఏ సభ్యులు పిలుపునిచ్చారు.ఒకరి అవగాహన మరొకరి ప్రాణరక్షణ అనే భావనతో ఈ సమాచారాన్ని ప్రజలందరికీ చేరవేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

▶▶ గ్రామంలో పాత,కొత్త అని తేడా లేకుండా అందరూ కలిసి పని చేయండి ▶▶ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు





యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 11): మండలం పరిధిలోని కోకట్ గ్రామ మాజీ సర్పంచ్ విజయ లక్ష్మీవెంకటప్ప వారి అనుచరులు దాదాపు 100 మంది తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కోకట్ గ్రామం నాకు పెద్ద మెజారిటీ ఇచ్చింది.నాకు చూపించిన ప్రేమ నేను ఎప్పటికీ మరువలేను.ఏ ఎన్నికలు వచ్చిన కోకట్ లో కాంగ్రెస్ పార్టీ గెలవాలి గ్రామంలో నీటి సమస్య లేకుండా చేస్తా.గ్రామంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.కొకట్ బ్రిడ్జి మంజూరు చేయించి,సీఎం రేవంత్ రెడ్డితో శంకుస్థాపన చేయిస్తా.సంగెంకుర్దు దేవాలయం వరకు రోడ్డును శివరాత్రి నాటికి పూర్తవుతుంది గ్రామంలో పాత,కొత్త అని తేడా లేకుండా అందరూ కలిసి పని చేయండి. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి యాలాల మాజీ సోసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి,డిసిసిబి వైస్ రవి గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,హన్మంత్ ముదిరాజ్, అక్బర్ బాబా,మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,వివిధ గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బూత్ నిర్మాణ్ అభియాన్‌తో బీజేపీ బలోపేతం

★ ఎల్లంపేట్ మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి కార్యాచరణ వేగవంతం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 11): ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో బూత్ నిర్మాణ్ అభియాన్ కార్యశాలను ఘనంగా నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యశాలలో భాగంగా బూత్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ రెడ్డి, సీఆర్‌పీఎఫ్ శ్రీనివాస్, దాది వెంకట్, దాది మురళీమోహన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం, కార్యకర్తల సమన్వయం, రాబోయే ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ పట్లోళ్ళ విక్రం రెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఎల్లంపేట్ మున్సిపాలిటీలో తప్పకుండా బీజేపీ జెండా ఎగిరేలా ప్రతి బూత్ పటిష్టంగా ఉండాలని, ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి దాది రమేష్, కార్యదర్శులు సద్ది రాజశేఖర్ రెడ్డి, తలారి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ పోచయ్య ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు జిన్నారం కృష్ణ, మొలుగు రవిచంద్ర, మాజీ సొసైటీ డైరెక్టర్లు జీడిపల్లి భూపాల్, మేకల దేవేందర్ రెడ్డి, సీనియర్ బీజేపీ నాయకులు యాదరాం మల్లారెడ్డి, నాగారం శ్రీశైలం, కొర్వి శ్రీకాంత్, అన్నపురాజు వెంకట్, మహేందర్, జగన్, సుభాష్ కుమార్, రాజశేఖర్, రుక్మారెడ్డి, ముత్యాంగారి రాములు, వెంకట్ చారి, నాగరాజు, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై బూత్ నిర్మాణ్ అభియాన్‌ను విజయవంతం చేశారు.

## గిర్మాపూర్ గుట్టల మల్లికార్జున స్వామి జాతరలో ప్రత్యేక పూజలు

★ స్వామివారిని దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 11): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ డివిజన్ గిర్మాపూర్ గ్రామంలో శ్రీ గుట్టల మల్లికార్జున స్వామి వారి జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ జాతర సందర్భంగా ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా ఆదివారం పాల్గొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి, శాంతి?సమృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను ఘనంగా నిర్వహించారు.

## సిరిగిరి పేట్ నుండి సంకిరెడ్డి పల్లి లింక్ రోడ్

▶▶ రూ 1 కోటి 25 లక్షల నిధులతో నిర్మాణం

▶▶ రోడ్డు పనులను పరిశీలించిన పంచాయతీ రాజ్ ఏఈ నందిని రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 11): తాండూర్ మండలంలోని సిరిగిరి పెట్ నుంచి సంకి రెడ్డి పల్లి వరకు కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులను ఆదివారం ఆర్ అండ్ బి డి ఏఈ నందిని రెడ్డి పరిశీలించారు. పనుల నాణ్యతను తనిఖీ చేసి కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఇప్పటికే సగం రోడ్డు పూర్తి కావడంతో స్థానిక ప్రజలు, మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల నుంచి రోడ్డు మార్గంలో వెళ్లే వాహన దారులు హర్షం వ్యక్త పరుస్తున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో గ్రామాల్లో బీటీ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయి. ఈ బీటి రోడ్డుకు కోటి 1.25 లక్షల నిధులు మంజురవడం జరిగిందని ఆర్ అండ్ బి డి ఏఈ తెలిపారు.

సూర్య
10
సోమవారం
12 జనవరి 2026

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 11) స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆదివారం ఆమనగల్లు పట్టణంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలకృష్ణ, సంఘం నాయకులు వరికుప్పల రాజు, శ్రీనివాస్, నిరంజన్, గండికోట జంగయ్య, దేరంగుల రాజశేఖర్, సంపంగి శ్రీను, ఓర్సు నాగయ్య, జంగయ్య, వరికుప్పల శివశంకర్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల సంఘం జిల్లా అద్యక్షుడిగా శివారెడ్డి...

## నియామాక పత్రం అందజేసిన రాష్ట్ర అథ్యక్షుడు సత్యానారాయణరెడ్డి..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 11 ):సంర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఫరూఖ్‌నగర్ మండలం మధురాపూర్ గ్రామ సర్పంచ్ శివారెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల చైతన్య సధస్సులో రాష్ట్ర అధ్యక్షుడు సత్యానారాయణ రెడ్డి జిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈసంధర్భంగా శివారెడ్డి జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక చేయ్యగా, ఉపాధ్యక్షులుగా అయ్యావారిపల్లి గ్రామ సర్పంచ్ గోటికి గోపాల్ రెడ్డిని ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యనిర్వహక కార్యదర్శిగా మాధవిరాంరెడ్డిని ఎన్నుకున్నారు. సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, పాలనపరమైన సమస్యలను కలిసికట్టుగా ఎదుర్కోవాలని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యానారాయణరెడ్డి సూచించారు. అనంతరం నూతన జిల్లా కమిటీని పలువురు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతాయుతంగా నడుచుకుంటాం... శివారెడ్డి...

జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యాతాయుతంగా నడుచుకుంటాం అని ప్రభుత్వానికి సర్పంచులకు వారధిగా ఉండి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడతా అని శివారెడ్డి స్పష్టం చేశారు. సర్పంచులకు నిరంతరం అండగా ఉంటానని ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సకాలంలో అందేలా కృషి చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన జిల్లా, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు..



ఆదర్శంగా ముందుకు సాగుతాం... గోపాల్‌రెడ్డి..

సామాజిక సేవకుడిగా, గ్రామ సర్పంచ్‌గా, సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆదర్శంగా ముందుకు సాగుతా అని గోపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా తనను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాలకుడిగా సేవకుడిగా అందరికి అందుబాటులో ఉండి గ్రామాల్లో గాంధీజీ కలులగన్న గ్రామ స్వరాజర్య స్థాపనలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. గ్రామాలు అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ సహకారం కోసం కలిసికట్టుగా ముందుకు సాగుతాం అని తెలిపారు.

పల్లెల్లో ప్రగతి పరుగులు పెట్టించాలి... సీనియర్ జర్నలిస్టు ఖాజాపాష,(కేపీ)

పల్లెల్లో ప్రగతి రథ చక్రాలు పరుగులు పెట్టించాలని షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు ఖాజాపాష కేపీ సూచించారు. నూతన జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా గోపాల్‌రెడ్డి ఎన్నికైన సంధర్భంగా ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సేవా తత్పరుడు గోపాల్‌రెడ్డిని గ్రామాల అభివృద్ధిలో తనదైన శైలిలో ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రజా సేవకుడిగా, నాయకుడిగా మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, జిల్లా నలుమూల నుంచి సర్పంచులు హజరయ్యారు.




# నీటి ఎద్దటి నివారణకు ముందస్తు చర్యలు

★ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 11) : వేసవికాలం సమీపిస్తుండడంతో గ్రామంలో నీటి ఎద్దటి నివారణకు సర్పంచ్ మానస వినయ్, ఉపసర్పంచ్ పందుగుల లింగం ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఆదివారం గ్రామంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మూడు కొత్త బోర్‌లను వేయించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలకై నిరంతర పోరాటం

▶▶ టీజీఎస్‌డబ్ల్యూఆర్‌టీఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు

▶▶ నేడు మంత్రితో బేటి కానున్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు



కందుకూరు,మేజర్‌న్యూస్(జనవరి 11): గురుకుల ఉపాధ్యాయల సమస్యలకై నిరంతర ం పోరాటం చేస్తామని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు అన్నారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. తెలంగాణలో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై చర్చించుటకు నేడు ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు బేటి కానున్నారని ఆయన తెలిపారు.ఇట్టి సమావేశంలో సమయసారిణి, ఆదివారం సెలవు రోజుల్లో పనిచేయడం, వీక్ ఆఫ్ ఇవ్వడం, రాత్రి బస నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు,విద్యార్థులకు సకాలంలో యూనిఫాం, పుస్తకాలు, ఉపాధ్యాయుల పదోన్నతులు డిఏ, ఏరీయర్స్ వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నామని, మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తారని ఆశిస్తున్నామని సైదులు తెలిపారు.

# నేటి యువత సమాజ సేవలో ముందుండాలి

▶▶ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు

▶▶ స్వామి వివేకానంద సేవా రత్న అవార్డు అందుకున్న సాధ మల్లారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 11): నేటి సమాజంలో యువత సేవా కార్యక్రమాలలో ముందుండాలని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. స్వామి వివేకా నంద 164 జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ఇంటలెక్చువల్స్ ఫోరం -2026 సంవత్సరాన్ని పురస్కరించుకుని సమాజసేవ, ప్రజా సేవ పలు రంగాలలో విశిష్ట సేవలు అందించినందుకుగాను కందుకూరు మండలం కొత్తగూడ మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డికి స్వామి వివేకానంద సేవా రత్న అవార్డును రామచంద్రారావు చేతులు మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి యువత స్వామి వివేకానంద ఆశయాలతో సమాజ సేవాలో ముందుండలన్నారు. యువత ప్రాశ్చాత్య సంస్కృతిలో పెడ దారి పోకుండా చూడాలన్నారు.భారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నడవలన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహిత మల్లారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజనారాయణ్ ముదిరాజ్, ఎండి అక్తర్ అలీ, డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్గి, బీజేపీజిల్లా నాయకులు కొంతం జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ నుండి గ్రామ సర్పంచ్‌గా కాస సత్యానారాయణ



★సత్కరించి అభినందించిన మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 11): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి రేషన్ డీలర్‌గా, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులుగా ఉన్న కాస సత్యానారాయణ గత నెల 17న జరిగిన గ్రామసంచాయతి ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందారు. ఈ మేరకు రేషన్ డీలర్ నుండి ప్రత్యక్ష ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన సత్యానారాయణను ఆదివారం మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమంలో మాడ్గుల మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. అంతకుముందు సత్యానారాయణను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, వివిధ గ్రామాల నేతలు శాలువాలు. పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సత్యానారాయణ మండల ప్రజలకు సుపరిచితులు అయినప్పటికి సౌమ్యుడిగా అందరి ఆధరాభిమానాలను చురగొన్నట్లు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవిల సహకారంతో అప్పారెడ్డిపల్లిని సమగ్రాభివృద్ధి చేసేందుకు సర్పంచ్‌గా సత్యానారాయణ పాలకవర్గసభ్యులు, ప్రజలతో కలిసి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్య, అప్పారెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన నాగారం గ్రామ సర్పంచ్ నిరటి లక్ష్మి శ్రీనివాస్ వార్డు సభ్యులకు సన్మానం

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 11)ఃమండల పరిదిలోని నాగారం గ్లామంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ నిరటి లక్ష్మి శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ సభ్యులను నాగారం మైనార్టీ తరపున అందరికీ సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా దారూర్ మండల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్బంగా వారిని సన్మానించారు.ఈ కార్యక్రమం లో మహమ్మద్ గౌస్,మాజీ ఉపసర్పంచ్ ఖయ్యూం,కుద్రత్, హైమత్, షాబుద్దీన్,సులేమాన్, మాసుల కరీం,లాల్ మొహమ్మద్,మహమూద్, ఖలీల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 11): గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, బుక్య సుమన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి సంప్రదాయ పండుగలు, మన సంస్కృతిని కాపాడుతూ, సమాజంలో ఐక్యతను, మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని, ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తుంగతుర్తి రవి చలివేంద్రాల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల వంటి సేవా కార్యక్రమాలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని వజ్రష్ యాదవ్ అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సుమారు 300 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా ముగ్గులు వేసిన వారికి యామిని ప్రథమ బహుమతి 12000 విష్ణుపురి కాలనీ, మౌనిక ద్వితీయ బహుమతి 6000, సబిత తృతీయ బహుమతి 3000, జ్ఞాపికలతో పాటు నగదు బహుమతిని కూడా అందించారు. ఈ పోటీలలో పాల్గొన్న మహిళలు అందరిని సన్మానించి జ్ఞాపికలను, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు కూడా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో జంగాచారి. సురేందర్ రెడ్డి, బండి శ్రీరాములు, రమేష్.నగేష్. చంద్రిక పవన్ గౌడ్, మజర్. కాటపాక కుమార్, సునీల్, సవి తరవళి.సాయి,ఉమేష్, వెంకటేశ్ గౌడ్, శరత్ గౌడ్. మహిళా నాయకులు అరుణ, అంజమ్మ మరియు వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీల ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం...

▶▶ అభివృద్ధి బాటలో రేగడి మామిడిపల్లి ▶▶ సర్పంచ్ భూపతి రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్ (జనవరి 11): ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ భూపతిరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత రెండేళ్లుగా గ్రామాలలో పరిపాలన వ్యవస్థ సరిగలేక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు.సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ,రేగడి మామిడిపల్లి నుండి రేగడి ఘనపూర్ వరకు ఫార్మేషన్ లింకు రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు,రోడ్లు డ్రైనేజ్,రెవెన్యూ సమస్యలు తీష్టవేశాయని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.మురుగు నీరు రోడ్లపైకి వీధుల్లోకి రాకుండా అండర్ డ్రైనేజ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంటు నాగమణి, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారమ్మ జాతర ఉత్సవాలు

★ బోనాలతో ప్రత్యేక నైవేద్యాలు సమర్పించిన మహిళలు





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 11): అమ్మ తల్లి గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజలకు చల్లంగా జీవించే విధంగా చల్లంగా చూడాలని గ్రామ పెద్దలు ఆదివారం ఘనంగా బంగారమ్మ తల్లి జాతర ఉత్సవాలు నిర్వహించారు గ్రామంలోని మహిళలు బోనాలతో అంగరంగ వైభవంగా అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు గ్రామంలోని ప్రజలు పెద్దలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశురాం, ముసలమ్మ ఉప సర్పంచ్ పాపి, మాజీ సర్పంచ్ వెంకటప్ప గ్రామ పెద్దలు అమ్రేష్, శివప్ప బాలప్ప, నరసింహులు నాగప్ప ఆశన్న మాజీ ఎంపీటీసీ సుశీల వెంకటేష్ బుచ్చిరెడ్డి,దొరేటి ఎల్లప్ప మాజీ సర్పంచ్ కొత్తపేట మొగులప్ప, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, గ్రామ మహిళలు,రాజశేఖర్ యువకులు పాల్గొన్నారు.



# మంత్రులపై దుష్ప్రచారం మానుకోవాలి

★ తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 11): మంత్రులపై దుష్ప్రచారం మానుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రా చానల్స్ కొన్ని తెలంగాణ మంత్రులపై అసత్య వార్తలను ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ఒకరి భావ స్వేచ్ఛకు భంగం కలిగించడం హేమమైన చర్య అని అన్నారు. గత రెండు రోజుల క్రితం ఓ ఆంధ్ర చానల్స్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అసత్య ఆరోపణలతో కూడా వార్తను ప్రచురించడం బాధకరమని తెలిపారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను బదనాం చేస్తూ ఇష్టానుసారంగా వ్యక్తిగత విషయాలను బయటికి లాగడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి అసత్య వార్తలను ప్రచురించడం మానుకోవాలని తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 5 సార్లు ఎమ్మెల్యేగా, ఎంపిగా గెలవడం జరిగిందని అలాంటి ఉన్నతమైన వ్యక్తిపై ఆసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. మంత్రి నిబద్ధతో కూడా వ్యక్తి అని ఆయన ఎలాంటి తప్పు చేయరని తెలిపారు. మరోసారి ఇలాంటి వార్తలు రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు థారాసింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి ఉన్నారు.

# బంగారమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

★ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 11): తాండూర్ మండలంలోని సిరిగిరి పేట్ గ్రామంలో కొలువైన బంగారమ్మ దేవాలయంలో అమ్మవారికి ఆదివారం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనో హర్ రెడ్డి దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ పరుశురాం గ్రామ పెద్దలు వెంకటయ్య, అమ్రేష్, వెంకటయ్య, శివయ్య, తప్పుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ సుశీల వెంకటేష్ శాలువల తో సత్కరించారు కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే నాగప్ప, గ్రామ పెద్దలు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగ వేడుకలు భారత సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం

▶▶ తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి సంబరాలకు మంచి ఆదరణ ▶▶ ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ ఎండీ బుయ్యాని సరళశ్రీనివాస్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్(జనవరి 11): తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి పండగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు అని,భారతీయ సంప్రదాయాలు,సంస్కృతి పరిరక్షణలో మహిళల పాత్ర కీలకం అని ఆమె పేర్కొన్నారు.తాండూరు పట్టణంలోని నేతాజీ గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఆదివారం నాడు సంక్రాంతి పండగను పురస్కరించుకొని శ్రీమతి సరళా రెడ్డి ఆధ్వర్యంలో సన్నిత మిత్రులు,ఆత్మీయులు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సరళారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు ఈ పండగకు నిలువెత్తు నిదర్శనం అని ప్రతిఒక్కరూ ఈ పండగను ఘనంగా జరుపుకోవడం అభినందనీయం అని ఆమె పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబర్చిన వారికి ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సంప్రదాయాలు కళలకు ప్రోత్సాహం అందిస్తున్న ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ ఎండి సరళారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# నారా భువనేశ్వరి ప్రొఫెషనల్ అవార్డు అందుకోవడం మహిళ లోకానికి ఆదర్శం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 11) పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేస్తున్న కృషిని గుర్తించి ఇండియన్ డైరీ అసోసియేషన్ సౌత్ జోన్ ఆమెకు అవుట్ స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డు అందజేయడం మహిళ లోకానికి ఆదర్శమని రాష్ట్ర టిడిపి నాయకులు, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ చెప్పారు. ఆదివారం ఆమనగల్లు లో మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా హెరిటేజ్ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కేవలం వ్యాపారపరమైన సంస్థ కాదని పాడి ని అభివృద్ధి చేసే విధంగా రైతులకు దిశా నిర్దేశం చేసే ఒక సామాజిక సేవా సంస్థ అని ఆయన తెలిపారు. గతంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పరిశ్రమ అభివృద్ధి లో భాగంగా వాటి కొనుగోలు కోసం రైతులకు 78 లక్షలు చెల్లించారని ఆయన వివరించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని అవార్డులు అందుకొని మహిళ లోకానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# స్వార్థచింతన లేని సేవలకు ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు

## ★ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్.ఐ యాదయ్య, సర్పంచ్ కొమ్ము కృష్ణ



నందిగామ, మేజర్న్యూస్ (జనవరి 11): స్వార్థం లేని సేవలకు ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు ఉంటుందని ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులంతా ఉన్నంతలో పరుల హితానికి పాటుపడాలని నందిగామ ఎస్.ఐ యాదయ్య, సర్పంచ్ కొమ్ము కృష్ణలు కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ సభ్యులంతా సంఘటితంగా ఉంటూ సమస్యలను అధికారుల దృష్టికి తేవాలని వారు సూచించారు. ఈ మేరకు నందిగామ గ్రామపంచాయతి ఆవరణలో ఆదివారం ట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు చెన్నగల్ల నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎస్.ఐ యాదయ్య, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ట్రాక్టర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. యూనియన్ సభ్యులందరూ ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు, నాయకులు మెక్కొండ రామస్వామి, జిల్లెల్ల బాల్ రెడ్డి, బొమ్మగాళ్ల లింగం, చాకలి నర్సింలు, బొంగుపల్లి జంగయ్య, చెన్నగాళ్ల అంజయ్య, శివగాళ్ల కృష్ణయ్య, బొమ్మగాళ్ల బాలయ్య, శివగాళ్ల బాలు, వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, ధార సురేష్, శివగాళ్ల ప్రవీణ్, శివగాళ్ల సురేష్, పట్నం కృష్ణయ్య యాదవ్, చింటెట్టి లత శివ కుమార్, అగ్గి మమత సురేష్, అగ్గి కృష్ణ గౌడ్, ఏకుల యాదయ్య, చెన్నగాళ్ల మహిపాల్ (జాన్), ఏపూరి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాధికారులను బురిడి కొట్టించిన వ్యక్తి రిమాండ్



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 11) ః ప్రభుత్వ అధికారులను బురిడి కొట్టించి విక్రయించిన భూమిని అడ్డదారుల్లో పొందేందుకు యత్నించిన సదరు వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా ఆ వ్యక్తికి 14రోజుల రిమాండ్ విధించిన సంఘటన చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై సంతోష్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డుకు చెందిన గుర్రాల బాల్రెడ్డి 2007లో సి.1/2917/2007 ద్వారా సర్వే నెం.510లో 0.32గుంటల భూమితో పాటు వివిధ సర్వే నెంబర్ల్లో మరో 5ఎకరాల 17గుంటల భూమిని అప్పట్లో నాలా కన్వర్షన్ చేసుకున్నారు. బాల్రెడ్డి తన కుమారులు శ్రీదర్రెడ్డి, నరేందర్రెడ్డిలతో కలిసి కందవాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.510(నాలా) 3,872గజాల భూమిని గుంటలుగా డాక్యుమెంట్ నెం.9065-07 ద్వారా ఇంద్రాసేనరెడ్డికి ఏజీపీఏతో విక్రయించగా, అతను 11029/07తో ఓబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డికి విక్రయించారు. రామచంద్రారెడ్డి 576/19తో కుర్వ మల్లేష్, ఎం.ప్రశాంత్రెడ్డికి ఏజీపీఏ చేయగా వారి నుండి డాక్యుమెంట్ నెంబర్స్ 18542/19.18543/19తో కుర్వ మంగమ్మ, కుర్వ మల్లేష్లు సదరు 0.32గుంటల భూమిని సెల్డీడ్ చేసుకున్నారు. రెవెన్యూ రికార్డుల్లో మంగమ్మ, మల్లేష్ పేర్లు నమోదయ్యాయి. ఇక్కడే కేటుగాడైన గుర్రాల నరేందర్రెడ్డి తన బుర్రకు పని చెప్పాడు. గతంలో తీసుకున్న నాలా ప్రొసిడింగ్ నిజామైనదేనని, ఇందుకు సంబంధించి రెవెన్యూ రికార్డులను సరిచూసి ధృవ పత్రం ఇవ్వాలని చేవెళ్ల ఆర్డీవోకు ఆర్జీ పెట్టుకున్నారు.గత సంవత్సరం మే 21వ తేదిన ఎల్ఆర్ నెం.ఎఫ్/1705/2025 కన్వర్షన్ సంబంధించి ధృవపత్రం నిజమేనని ఆర్డీవో చంద్రకళ ధృవపత్రం ఇచ్చారు. దీని సహాయంతో చేవెళ్ల సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో బాల్రెడ్డి తన కుమారుడైన నరేందర్రెడ్డికి సర్వే నెం.510లో 3,872గజాలు (0.32గుంటలు) భూమిని గిఫ్ట్డిడ్ ద్వారా రిజిస్ట్రర్ చేశారు. నాటి డాక్యుమెంట్ నెం.9065/2007 ఏజీపీఏ, తాజా గిఫ్ట్డిడ్ డాక్యుమెంట్ నెం.4262/2025 డాక్యుమెంట్స్, రిజిస్ట్రర్లోని బాల్రెడ్డి, నరేందర్రెడ్డిల సంతకాలను ఎఫ్ఎస్ఎల్కు పంపడం జరిగింది. ఈ రెండు డాక్యుమెంట్స్, రిజిస్ట్రర్లో సంతకాలు ఒక్కటేనని ఎఫ్ఎస్ఎల్ నివేధికలో తేలాయి. దీంతో ఒకే సర్వే నెం, ఒకే విస్తరణ (0.32గుంటల) భూమిని డబుల్ రిజిస్ట్రర్ చేసినందుకు బాల్రెడ్డి, నరేందర్రెడ్డిలపై క్రైమ్ నెం.510/2025 అండర్ సెక్షన్ 61(1), 318(4), 335, 336, 338 బీఎస్ఎస్ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కాగా తన తండ్రికి ఏమి తెలియదని దీనికి కర్త,కర్మ,క్రియ తానేనని విచారణలో నరేందర్రెడ్డి అంగీకరించారు. దీంతో అతనికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించగా కంది జైల్కు తరలించడం జరిగింది.

# తల్లిను హత్య చేసిన కొడుకు రిమాండ్

చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 11) ః వారసత్వంగా వచ్చిన భూమిని అక్కకు రిజిస్ట్రేషన్ చేసినందుకు తల్లిని హత్య చేసిన కొడుకును అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించారు. చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో నవంబరు 22 తేదీన సుమతమ్మ ఇంట్లో అనుమానాస్పదంగా మృతి చెందడంతో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయగా కొడుకే హత్య చేసినట్లు తేలింది. ఆదివారం అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను సీఐ భూపాల్ శ్రీధర్ వెల్లడించారు. చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామానికి చెందిన సుమతమ్మ(66), రాంరెడ్డి దంపతులకు కూతురు రూప, కుమారుడు రాఘవేందర్రెడ్డిలు ఉన్నారు. కూతురు పెళ్లి జరిగిన కొద్ది రోజులకే భర్త చనిపోవడంతో తండ్రి కూతురుకు రెండు ఎకరాల భూమి ఇస్తానని మాట ఇచ్చాడు.కొన్ని సంవత్సరాల క్రితం రాంరెడ్డి చనిపోవడంతో వారసత్వ భూమిని భార్య పేరుపై 3 ఎకరాలు, మిగత భూమిని కొడుకు పేరుపై మోటేషన్ చేసుకున్నారు. కొడుకు వివాహం జరిగిన తర్వాత ఇంట్లో గొడవలు రావడంతో తండ్రి ఇచ్చిన మాట ప్రకారం తల్లి పేరుమీద ఉన్న భూమిలో నుంచి 1.0 ఎకరాల భూమి చేసింది. మిగిలిన భూమి కూడా చేయమని తమ్ముడితో గొడవ పడింది. గ్రామంలో పంచాయతీ పెట్టి ఇచ్చిన హామీ మేరకు అర ఎకరం భూమి చేసి ఇవ్వాలని పంచాయతీలో చెప్పారు. అప్పటి నుంచి అక్క, తల్లి ఒకే దగ్గర ఉంటున్నారు. రాఘవేందర్రెడ్డి గ్రామంలో ఉండకుండా నాగర్గూడ చౌరస్తాలో అద్దెకు ఉంటూ గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాడు. ఆరు నెలల క్రితం కొడుకు తెలియకుండా తన పేరుపై ఉన్న మొత్తం భూమిని కూతురుకు రిజిస్ట్రేషన్ చేసింది. బయటకు మాత్రం తనకు ఇవ్వాల్సి భూమి, ప్లాట్ ఇవ్వాలని తమ్ముడితో అక్కడ గొడవ పడేది. కొన్ని రోజులకు తల్లి పేరుమీద ఉన్న భూమి అక్కకు చేసిన విషయం తమ్ముడికి తెలియడంతో కొపంతో తల్లికి దూరంగా ఉంటున్నాడు. నవంబరు 21న రాఘవేందర్రెడ్డి దేవరంపల్లి గ్రామంలోని ఇంటికి వెళ్లాడు. భూమి విషయంలో తల్లితో గొడవ పడ్డాడు. మాట మాట పేరిగి ఆవేశంతో తల్లిని గొంతు పిసికి గొడకు నెట్టడంతో తలకు బలమైన గాయలై మృతి చెందింది. భయంతో ఏమి తెలియనట్లుగా నాగర్గూడకు వెళ్లి పడుకున్నాడు.22వ తేదీన ఉదయం పొలం పనుల కోసం గ్రామానికి వచ్చిన తాడుపత్రి కోసం ఇంటికి వచ్చాడు. ఏమి తెలియనట్లుగా తల్లి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు మేనమామ అంజిరెడ్డికి ఫోన్ చేసి తెలిపాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలంకు వెళ్లి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టారు. కొడుకు ఫోన్ ట్యాప్ చేయగా అతడే హత్య చేసినట్లు తేలింది. అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే ఘనవిజయం

## ★ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ను కలిసి కార్పొరేషన్ ఎన్నికలపై చర్చించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచమల్ల సురేష్



శంషాబాద్, మేజర్న్యూస్ (జనవరి 11): రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని శాసనసభ్యులు ప్రకాష్గౌడ్ దిశానిర్దేశం చేసినట్లు శంషాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సురేష్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించిన అనంతరం కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయంపై సానుకూలంగా చర్చించడం జరిగిందని తెలిపారు. పార్టీ అభ్యర్థుల విజయానికి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరిని సమన్వయం చేయాలని, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్లో సముచిత స్థానం దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు సురేష్ వివరించారు.

# చౌదరి గూడెం మండల కేంద్రము కు మహర్ధశ...



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:10): చౌదరి గూడెం మండల కేంద్రము కు మహర్ధశ ప్రారంభమైంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంద్రం పల్లి రాజు తెలిపారు. రాజు మాట్లాడు తు మన ఎమ్మెల్యే శంకరన్న కు చౌదరి గూడెం మండల ప్రజలు రుణ పడి ఉంటాం అని ఆయన అన్నారు. గుంజల్పహడు నుండి చౌడాపుర్ వరకు బి టీ రోడ్డు మంజూరీ అని ఆయన తెలిపారు. పద్మారం నుండి బోయాగుడ వరకు బి టీ రోడ్డు మంజూరీ, చౌదరి గూడెం మండల కేంద్రము కు 40 లక్ష ల తో నిధులు మంజూరు, ఆయా గ్రామాల కు నిధులు మంజూరు చేసిన మన ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేకంగా ధన్యవాదాలు రాజు తెలిపారు.

# తుమ్మల పల్లి గ్రామాన్ని సందర్శించి న జిల్లా డిప్యూటీ సి ఇ ఓ..





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:10): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామపంచాయతీ నీ సందర్శించిన రాంగారెడ్డి జిల్లా సి. ఈ ఓ. రంగారావు సందర్శించిన రంగారావు ను గ్రామ సర్పంచ్ సాన సలీమ్ హర్షద్ పటేల్ స్వాగతం పలికారు. అనంతరం సి ఈ ఓ రాంగారావు మాట్లాడుతూ శాబాస్ సర్పంచ్ అమ్మ అని ఆయన అన్నారు. గ్రామములో ఒకే సారి అభివృద్ధి పనులు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమములో స్థానిక ఎం పి డి ఓ, ప్రవీణ్ కుమార్, ఎం పి ఓ. హన్మంతు రెడ్డి, అజమ్ పటేల్, బంగారు అంజయ్య, ఫాయాజ్, శ్రీధర్, సాకలి శ్రీను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు- చౌదరి గూడెం మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా మొనాచారి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:11): ఆదివారం నాడు మండల బి ఆర్ ఎస్ పార్టీ నూతన సర్పంచ్ ల సంగా అద్యక్షులు గా పద్మరం సర్పంచ్ మోనాచారి నీ ఏకగ్రీవంగా ఎన్నికైన ట్టు మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఇంద్రా నగర్ సర్పంచ్ మహబూబ్ బీ, ప్రధాన కార్యదర్శిగా ఎదిర సర్పంచ్ డీ. విజయ లక్ష్మి, చింతకుంట సర్పంచ్ నేనావత్ దేవి, కార్యదర్శులుగా వీరన్న పెట్ సర్పంచ్ కే. సుమతా, ఎలికిచ్చర్ల సర్పంచ్ కే. సోనీ శేకర్, గూంజల్ పహాడ్ సర్పంచ్ వెంకటయ్య, గౌరవ సభ్యులుగా రవి, కే. స్వప్న సత్యం, జంగమ్మలను ఏకగ్రీవంగా ఎన్నికైన ట్టు మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, రమేశ్, నారాయణ గౌడ్, రాజు నాయక్, బంగారు రామచంద్రయ్య, రాజు, ఆనంద్ గౌడ్, శివరాజ్, రాజ్ కుమార్, గోపాల్ , గొల్ల శ్రీను, మల్లేశ్, మల్లేశ్, నరేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి గుర్తింపు పొందండి

## - కేశంపేట మాజీ ఎం పి పి. రవీందర్ యాదవ్ - మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం తో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి: 11):. మండల పరిది ,లోని చింతకుంట తండా లో ఈ రోజు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశం పేట మాజీ ఎం పి పి. రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యువత పట్టుదలతో అంకితభావంతో క్రీడల్లో రాణించి గుర్తింపు పొందండి అని ఆయన అన్నారు. యువత ముందుకు వచ్చి పట్టుతో క్రీడల్లో మంచి నైపుణ్యంతో ముందుకు సాగాలని యువతకు పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈ ట గణేశ్, సయ్యద్ హాఫిజ్, రాములు, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, రాజేష్ పటేల్, సత్య ప్రమోద్ రావు రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



## విజేతలకు నగదు బహుమతులు

## అందజేసిన మాధవి, కాంతారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ డివిజన్ వినోద్ కుమార్ గౌడ్, మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి సరస్వతి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఫేస్3 బతుకమ్మ కుంట పార్క్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా భాజపా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, గౌరవ అతిథిగా నిజామాబాద్ జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరయ్యారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను ప్రోత్సహించేందుకు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.3,000, రెండవ బహుమతిగా రూ.2,000, మూడవ బహుమతిగా రూ.1,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా కొల్లి మాధవి మాట్లాడుతూ, మన పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళల సృజనాత్మకతకు ముగ్గులు ఓ నిదర్శనమని పేర్కొంటూ, ఆకాశంలోని చుక్కలను భూమిపైకి దింపినట్లుగా ముత్యాల ముగ్గులు, రంగుల సమన్వయం మహిళల ప్రతిభను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి సాంస్కృతిక



కార్యక్రమాలను నిర్వహిస్తున్న డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ని, మహిళా మోర్చా నాయకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాధవరం కాంతారావు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. కష్టపడే రైతులను, వారికి తోడ్పడే పశువులను గౌరవించే గొప్ప సంప్రదాయం తెలుగు వారిదేనని గుర్తు చేశారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ పండుగను ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొంటూ, తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలు డివిజన్‌లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ఆదర్శ్ నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

## మహిళల సృజనాత్మకతకు వేదికగా ఆదర్శ్ పార్క్



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆదర్శ్ నగర్ మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్‌లోని ఆదర్శ్ పార్క్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాలనీలో పండుగ వాతావరణాన్ని సృష్టించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి ఆదర్శ్ నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.



ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ మహిళా మండలి సభ్యులు బి. దుర్గాభవాని, ఎం. చంద్ర లీల, కె. లక్ష్మి, ఈ. బాలమణి, ఏ. స్నేహ, శ్రీమతి భాగ్యలక్ష్మి, కనక లక్ష్మి గార్లు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే సొసైటీ డైరెక్టర్ ఎం. దుర్గా, ఎన్. చంద్రశేఖర్, నాగభూషణం, ఎన్. రవికుమార్, నాంచారమ్మ గార్లు పాల్గొన్నారు. ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ సభ్యులు కోటేశ్వరావు, శివలాల్, నారాయణ గౌడ్, జై శ్రీనివాసరావు, సురేందర్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. స్థానిక మహిళలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల సాంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ ముగ్గుల పోటీలు అందరి ప్రశంసలు పొందాయి.

# ఏకశీలనగర్ వెంచర్‌తో నాకు ఎలాంటి సంబంధం లేదు

## ★ హర్ష కన్స్ట్రక్షన్ ఎండీ అలూరి వెంకటేశ్వరరావు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 11):

ఏకశీలనగర్ వెంచర్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని హర్ష కన్స్ట్రక్షన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అలూరి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 739, 740, 741, 742లలో ఉన్న మొత్తం 47 ఎకరాల 25 గుంటల భూమిని తాను చట్టబద్ధంగా కొనుగోలు చేశానని తెలిపారు. దీనికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, అన్ని రెవెన్యూ పత్రాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? తన సర్వే నెంబర్లలో ఎప్పుడూ వెంచర్ చేయలేదని, ఏకశీలనగర్ వెంచర్‌కు సంబంధించిన భూములు పూర్తిగా వేర్వేరు సర్వే నెంబర్లలో ఉన్నాయని తెలిపారు. ఏకశీలనగర్ వెంచర్‌కు సంబంధించిన సర్వే నెంబర్లు 743, 744, 745, 746, 747లలో మొత్తం 64 ఎకరాల 32 గుంటల భూమి ఉందని, తన భూమి సర్వే నెంబర్లు వీటికి పూర్తిగా భిన్నమని స్పష్టం చేశారు. 739 సర్వే నెంబరులో తిరుమల నగర్ వెంచర్, 748, 749లలో చైతన్య నగర్ వెంచర్, అలాగే 748, 750 లలో లక్ష్మణరావు, జములాద్దీన్ వెంచర్లు ఉన్నాయని వివరించారు. 748, 749 సర్వే నెంబర్లలో సిద్ధార్థ కళాశాల కూడా ఉందని చెప్పారు. మరోవైపు సీలింగ్ ల్యాండ్, ఖాళీ భూమి కూడా ఉందని తెలిపారు. అయినా కొంతమంది కావాలనే తనపై కక్ష్యగట్టి తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమికి సంబంధించిన అన్ని కేసుల్లో కోర్టు తీర్పులు తనకు అనుకూలంగానే వచ్చాయని చెప్పారు. రెవెన్యూకు సంబంధించిన అన్ని సర్వే రిపోర్టులు కూడా తన వద్ద ఉన్నాయని వెల్లడించారు. 739 నుంచి 742 సర్వే నెంబర్లలోని 47 ఎకరాల 25 గుంటల భూమిలో ఒక్క ప్లాట్ అయినా అమ్మినట్టు ఎవరు చూపగలిగితే తాను బాధ్యత తీసుకోవడానికి సిద్ధమని సవాల్ విసిరారు. తాను భూమి కొనుగోలు చేసిన తర్వాత ఒక్క సేల్ డీడ్ అయినా ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. నిజాలు తెలిసినా పనిగట్టుకుని కొంతమంది తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అలూరి వెంకటేశ్వరరావు ఆరోపించారు.

# ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 11):ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముఖేష్ కుమార్ రాజ్ భర్, తన భార్య పిల్లలతో కలిసి జీవనోపాధి కోసం తన స్వస్థలం నుండి జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ శ్రీరామ కాలనీకి వచ్చి జీవిస్తున్నారు. ముఖేష్ కుమార్ కూలీ పని చేస్తుండగా, అతని భార్య కుమారి పూనమ్(24) లక్ష్మీగూడా మోడీ బిల్డర్ లో కూలీ పని చేస్తుంది. 20రోజుల క్రితం ముఖేష్ భార్య రాత్రి సమయంలో మోడీ బిల్డర్స్ లో పనిచేసే రింకు కుమార్ అనే వ్యక్తితో ఫోన్ లో మాట్లాడుతున్నందుకు తన భార్యను మందలించాడు. ఈనెల 1న ఉదయం 8గంటలకు ముఖేష్ పనికి వెళ్లగా, అతని భార్య, పిల్లలు ఇంట్లోనే ఉన్నారు. రాత్రి 8 గంటలకు ముఖేష్ పని నుండి ఇంటికి వచ్చి చూడగా అతని భార్య, ఇద్దరు పిల్లలు ఇంట్లో కనిపించలేదు. దీంతో ముఖేష్ తన భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, తన స్వగ్రామంలో ఉన్న బంధువుల వద్ద వాకబు చేసిన ఆచూకీ లభ్యం కాలేదు. అయితే తన భార్య అదృశ్యంపై రింకు అనే వ్యక్తే కారణమని అనుమానిస్తూ పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం

## మహిళా అధ్యక్షురాలిగా తిప్పని మాదవిరాంరెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ః రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మహిళా అధ్యక్షురాలిగా చేవెళ్ల మండల రేగడి ఘనాపూర్ గ్రామ సర్పంచ్ తిప్పని మాదవిరాంరెడ్డి నియమితులయ్యారు. తెలంగాణ పంచాయతీ చాంబర్, తెలంగాణ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన చైతన్య సదస్సులో తిప్పని మాదవిరాంరెడ్డి ఎన్నుకుని నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లా సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలుగా నియమించడం చాలా సంతోషంగా ఉందని, మహిళలను చైతన్యవంతులను చేసేందుకు నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. మహిళలు రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తానని, సర్పంచుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్మూ చేయకుండా అందరిని కలుపుకుని పని చేస్తానని చెప్పారు. పంచాయతీల్లో నిధులు లేక సర్పంచ్ ఇబ్బందులు పడుతుంటే కరెంట్ బిల్లులు కట్టాలని చెప్పడం బాధాకరమన్నారు. పంచాయతీ కరెంట్ బిల్లులు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యానారాయణరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూధన్‌గుప్తా తదితరులు ఉన్నారు.

# చర్చ్ అభివృద్ధి రూ.1లక్ష విరాళం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ః కులమతలకు అతీతంగా అందరు కలిసిమెలసి ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మిట్ట వెంకట రంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులోని నూతన అపోస్తులిక చర్చ్ అభివృద్ధికి రూ.1లక్ష విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రార్థన మందిరాలు నిర్మిచడం వల్ల అధ్యాత్మికత నెలకొంటుందన్నారు. గ్రామాల్లో అందరు కలిసిమెలిసి సోదరభావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బోడ రామయ్య, గ్రామస్తులు రాములు, నర్సింహులు, సంఘం సభ్యులు ఉన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 11) ః చేవెళ్ల మండలం ధర్మసాగర్ గ్రామంలో ప్రతి ఏడాది మకర సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే బంగారు మైసమ్మ బోనాలు ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలను బోనాలను ముస్తాబు చేసి పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో బంగారు మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు ఉన్నారు.